ANN తెలుగు
Follow: @ANNTELUGU
17-04-2025
# మహా పత్రిక
గురువారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 136 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## గద్దర్ అవార్డుల చైర్ పర్సన్‌గా జయసుధ

ఈ నెల 21 నుంచి నామినేషన్ల పరిశీలన

15 మంది సభ్యులతో ఏర్పాటైన జ్యూరీ

1248 నామినేషన్లు.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇంత స్పందన రాలే

**మహా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ కు అందిన నామినేషన్లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని జ్యూరీ సభ్యులకు ఎఫ్ డీసీ చైర్మన్ దిల్ రాజు కోరారు. బుధవారం ఎఫ్ డీసీ సమావేశ మందిరంలో జ్యూరీ చైర్మన్ సినీనటి జయసుధ అధ్యక్షతన గద్దర్ అవార్డ్స్ జ్యూరీ సమావేశం జరిగింది. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను ఛాలెంజ్ గా తీసుకుని ఈ ఎంపిక ప్రక్రియను పూర్తి చేయ నున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్ డి సి చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ, తెలుగు చలనచిత్ర రంగానికి జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చే విధంగా వ్యవహరించాలని జ్యూరీ సభ్యులను కోరారు. జ్యూరిలో నిష్ణాతులైన వారిని ప్రభుత్వం నియమించినట్లు తెలిపారు. 14 ఏండ్ల తర్వాత ప్రభుత్వం చలన చిత్ర అవార్డ్స్ ను ఇస్తున్నట్లు తెలిపారు.

మిగతా 2లో

### టాప్ న్యూస్

**మీరనుకున్నంత సాఫ్ట్ కాదు**



- ఎర్రబెల్లి దయాకర్.. మిమ్మల్ని కాంగ్రెస్ క్యాడర్ పొలిమేర వరకు తరిమికొడతారు
- పాలకుర్తిని వదిలివెళ్లం.. అత్తా కోడళ్ళ సిన్మా చూపిస్తాం
- నీ దోపిడీ అంతా కక్కిస్తాం
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిప్పులు

02

**సూపర్ ఓవర్.. సూపర్ విక్టరీ**



- ఎదురులేని ఢిల్లీ
- ఢిల్లీ, రాజస్థాన్ మ్యాచ్ 'టై'.. సూపర్ ఓవర్‌లో ఫలితం

08

**మా ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయి**



- కూల్చితే కూలిపోయే ప్రభుత్వం మాది కాదు
- మంత్రి శ్రీధర్‌బాబు

02

## టోక్యోలో సీఎం రేవంత్‌కు భారత రాయబారి విందు

**జపాన్‌కు చేరుకున్న సీఎం రేవంత్ టీమ్**



**మహా:** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రైజింగ్ బృందం జపాన్ కు చేరుకుంది. బుధవారం టోక్యోలోని 100 ఏళ్ల నాటి ఇండియా హౌస్‌లో భారత రాయబారి శిబు జార్జ్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం బృందానికి విందు ఏర్పాటు చేశారు. డీఎంకే ఎంపి కనిమొళి, కాంగ్రెస్ ఎంపి కె. రఘువీర్ రెడ్డి, మాజీ మంత్రిఎంపి నెపోలియన్, పలువురు అధికారులు ఈ విందులో పాల్గొన్నారు. సీఎం ఏప్రిల్ 22 వరకు జపాన్ లో పర్యటించనున్నారు.

మిగతా 2లో








# భగ్గుమన్న కాంగ్రెస్

## సోనియా రాహుల్‌పై కేసులపై ఆగ్రహం

### రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు

హైదరాబాద్ లో ధర్నాలో పాల్గొన్న టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం, ఆదిలాబాద్‌లో కంది శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ధర్నాలు

రాజకీయ దురుద్దేశంతోనే సోనియాపై కేసు మంత్రి శ్రీధర్ బాబు ధ్వజం

**హైదరాబాద్, మహా:** రాజకీయ దురుద్దేశంతో సోనియాగాంధీపై రాహుల్ గాంధీ పై ఎ1,ఎ2 ఛార్జ్ షీట్ వేశారని, 12 ఏళ్ళ తర్వాత మోదీ ఇపుడు ఛార్జిషీట్ వేయడం కాంగ్రెస్ అంటే ఎంత భయపడుతున్నాడో అర్థమవుతున్నదని కాంగ్రెస్ నేతలు ధ్వజమెత్తారు. టీపీసీసీ పిలుపుమేరకు తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ధర్నాలు జరిగాయి. హైదరాబాద్ డిసిసి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని కేంద్రంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పెరుగుతున్న కొద్దీ మోదీ గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయని., అక్రమ కేసులతో కాంగ్రెస్ ఎదుగుదలను ఆపలేరన్నారు. హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ ఆందోళన నిర్వహించగా, ఆదిలాబాద్ లో కంది శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేపట్టారు. బిజెపికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సోనియా, రాహుల్ గాంధీ వెంట ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పూర్తిగా నిలబడుతుందన్నారు.

మిగతా 2లో

**దొంగ కేసులన్నీ వీగిపోతాయ్**
**- పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్**

మోదీ ప్రభుత్వం సోనియా, రాహుల్ గాంధీలపై తప్పుడు కేసులు నమోదు చేసిందని, అవన్నీ కోర్టులో వీగిపోతాయని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఇవాళ హైదరాబాద్ లో సోనియా, రాహుల్ పై ఈడీ చార్జిషీట్ కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. తమ పత్రిక లో తమ పార్టీ డబ్బులు పెడితే మాని లాండరింగ్ కేసు పెట్టడం కుట్ర పూరితమని అన్నారు. నేషనల్ హెరాల్డ్ లో ఎలాంటి తప్పూ జరగలేదని అన్నారు. మసిపూసి మారేడు కాయ చేయాలని బీజేపీ చూస్తోందని అన్నారు. మనీ ల్యాండరింగ్ కేసులు 90% ప్రతిపక్ష నేతల మీదే నమోదవుతున్నాయని ఆరోపించారు. ఈడీ అధికారులు స్వయం ప్రతిపత్తిని మర్చిపోయి పనిచేస్తున్నారని అన్నారు. కులం, మతం పేరుతో, ఈడీ, సీబీలను ఉపయోగించుకొని మోదీ సర్కారు రాజకీయం చేస్తోందని అన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని మోదీ భయపడుతున్నారని అన్నారు. అందుకే దొంగ కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. అవన్నీ కోర్టులో వీగిపోతాయని చెప్పారు.

## గేమ్ చేంజర్‌గా రాజీవ్ యువ వికాసం

**యువకుల జీవితాలు మారుతాయి**

బ్యాంకర్లకు మంచి పేరు వస్తుంది

జిల్లా స్థాయిలో కలెక్టర్లు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించాలి

రాజీవ్ యువ వికాసం పథకంపై బ్యాంకర్లతో డిప్యూటీ సీఎం భట్టి



**మహా :** రాజీవ్ యువ వికాసం పథకంతో నిరుద్యోగుల జీవితాలు మారుతాయి, వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయి ,రాష్ట్రంలో ఈ పథకం ఒక గేమ్ చేంజర్ గా మిగులుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం ప్రజా భవన్ లో యువ వికాసం పథకం అమలుపై బ్యాంకర్ల ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీవ్ యువ వికాస పథకాన్ని ఒక సాధారణ సంక్షేమ పథకంగా చూడవద్దని బ్యాంకర్లను కోరారు. మానవీయ కోణంలో రాష్ట్ర ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు సుదీర్ఘ సమావేశాలు నిర్వహించి పథకానికి రూపకల్పన చేసినట్టు వివరించారు.

మిగతా 2లో

## మళ్ళీ రాజ్ తరుణ్ లావణ్య రచ్చ

మా ఇల్లును లావణ్య ఆక్రమించిందంటూ రాజ్ తరుణ్ పేరెంట్స్ ధర్నా

వివరాలు 2లో



## ఐపీఎల్‌లో మ్యాచ్ ఫిక్సింగ్?

- ప్లేయర్లకు హైదరాబాద్ వ్యాపారవేత్త గాలం
- ఫ్రాంచైజీలకు బీసీసీఐ వార్నింగ్
- నోటీసులు జారీ చేసిన బీసీసీఐ

వివరాలు 8లో

## అన్‌లిమిటెడ్ ట్రావెల్ ఆఫర్

ఏడాదికి 3 వేల టోల్ ఫీజు

పరిశీలిస్తున్న కేంద్ర ప్రభుత్వం

వివరాలు 3లో

## చిక్కుల్లో స్మితా సబర్వాల్

హెచ్‌సీయూ భూముల వ్యవహారం

నోటీసులు అందించిన తెలంగాణ పోలీసులు



**మహా :** సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్ చిక్కుల్లో పడ్డారు. తెలంగాణ పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేశారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న "హాయ్ హైదరాబాద్" అనే ఎక్స్ హ్యాండిల్ పోస్టు చేసిన గిబ్లీ ఫొటోను స్మిత రీపోస్ట్ చేశారు. అందులో హెచ్‌సీయూ మష్రూమ్ రాక్ ఎదుట భారీగా బుల్డోజర్లు ఉన్నట్లు ఉంది. అలాగే వాటి ముందు నెమలి, జింకలు ఉన్నాయి. ఈ పోస్టుని ఐఏఎస్ స్మితా సబర్వాల్ తన ఎక్స్ ఖాతాలో రీపోస్టు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఫేక్ ఫొటోగా తేల్చారు.

మిగతా 2లో

## భూభారతి చట్టం నేటి నుండి అమలు

సేవలు ప్రారంభించనున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భూ సమస్యల పరిష్కారంలో ఇది అత్యంత కీలకం



**హైదరాబాద్, మహా:** తెలంగాణలో భూ భారతి చట్టం గురువారం నుంచి పైలట్ ప్రాజెక్ట్ ద్వారా అమల్లోకి రానుంది. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ చట్టాన్ని ప్రారంభించనున్నారు. ఇది భూ సమస్యలను పరిష్కరించేందుకు కీలకం కానుందని మంత్రి తెలిపారు. తెలంగాణలో పలు రకాల భూ సమస్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో రానున్న రోజుల్లో అనేక భూ సమస్యలకు పరిష్కారం లభించనుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో గురువారం నుంచి ఈ చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు ప్రకటించారు.

మిగతా 2లో

## తదుపరి చీఫ్ జస్టిస్‌గా బీఆర్ గవాయి

- కేంద్ర న్యాయశాఖకు జస్టిస్ ఖన్నా లేఖ
- మే 13న రిటైర్మెంట్ కానున్న సిజెఐ సంజీవ్ ఖన్నా

02

# చిక్కుల్లో స్మితా సబర్వాల్

## హెచ్‌సీయూ భూముల వ్యవహారం

## నోటీసులు అందించిన తెలంగాణ పోలీసులు



(మొదటి పేజీ తరువాయి)
ఈ మేరకు బీఎన్ఎస్ 179 సెక్షన్ కింద నోటీసులు అందించారు. కాగా, కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి పెద్దఎత్తున వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. 400 ఎకరాల భూముల్లో చెట్లు తొలగించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నించగా.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థులు అడ్డుకున్నారు. ఈ మేరకు పెద్దఎత్తున ఉద్రక్తతలు చోటు చేసుకున్నాయి. దీనిపై పలువురు హైకోర్టు, సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించారు. మరోవైపు సోషల్ మీడియా వేదికగా దీనిపై పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. పదుల కొద్దీ బుల్డోజర్లతో చెట్లను తొలగిస్తున్నారని, అక్కడున్న జీవరాశులకు ఆశ్రయం లేకుండా చేస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు. చెట్ల తొలగింపునకు సంబంధించిన ఫొటోలు, వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై తెలంగాణ సర్కార్ ఆగ్రహం వ్యక్తం చేసింది. కొంతమంది ఉద్దేశపూర్వకంగా ఏఐ ఫొటోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడింది. ఈ మేరకు అలాంటి వారిపై విచారణ జరిపి కేసులు నమోదు చేయాలని ఆదేశించింది. ఇప్పటికే పలువురి నోటీసులు ఇచ్చిన పోలీసులు.. కొంతమంది బీఆర్ఎస్ నేతలపైనా కేసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఐఏఎస్ స్మితా సబర్వాల్ ఫేక్ ఫొటోలు రీపోస్టు చేశారంటూ తాజాగా నోటీసులు అందించారు.





# భగ్గుమన్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)
పలువురు మంత్రులు కేంద్రం తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

**హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ఆధ్వర్యంలో**

సోనియా గాంధీ,రాహుల్ గాంధీ లపై ఈడి చార్జి షీట్ లకు నిరసనగా బీజేపీ కి వ్యతిరేకంగా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ భారీ ధర్నా నిర్వహించారు. ధర్నాలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు, ముఖ్య నేతలు,అనుబంధ సంఘాల నేతలు ,యూత్ కాంగ్రెస్ ,మహిళా కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ ల ఈడి వేధింపులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారంటూ బీజేపీ కి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద స్వయంగా కింద కూర్చొని నిరసనలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. మోడీ,బీజేపీ కుట్రపూరిత వైఖరి నశించాలి అంటూ నినాదాలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీ కుటుంబంపై బీజేపీ కక్షసాధింపు ధోరణి నశించాలని, గుజరాత్ లో జరిగిన ఎఐసిసి ప్లీనరీ సమావేశం తరువాత బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతుంటే కాంగ్రెస్ అగ్రనేతలను ఈడి కేసుల పేరుతో వేధింపులు చేస్తూ ఇబ్బందులు పెడుతోందన్నారు.

**ఆదిలాబాద్ లో**
**కంది శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో..**

**ఆదిలాబాద్ మహా :** నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ , రాహుల్ గాంధీలపై ఈడీ ఛార్జ్ షీట్ నమోదు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు బుధవారం పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి ఆదిలాబాద్ పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయం నుండి నిరసన ర్యాలీ చేపట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం , ఈడీ కి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ఎప్పుడు పాత బడి పోయిన కేసులో మోదీ ఈడీ అత్యుత్సాహంతో తమ నేతలను ఆ కేసులో దోషులుగా చిత్రీకరించేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. బీహార్ లో రానున్న ఎన్నికలలో తమ కూటమి గెలవ బోతుందని ఎదో చేసి అక్కడ ప్రభావం చూపించాలన్న ఎత్తుగడలో భాగమే ఈ తప్పు డు కేసులన్నారు. వెంటనే వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ తడాఖా చూపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ అడ్డి భోజారెడ్డి,జహీర్ రంజానీ, గుడిపల్లి నగేష్, ఆదిలాబాద్ పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ అవార్డుల చైర్ పర్సన్‌గా జయసుధ

## ఈ నెల 21 నుంచి నామినేషన్ల పరిశీలన

### 15 మంది సభ్యులతో ఏర్పాటైన జ్యూరీ

### 1248 నామినేషన్లు.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇంత స్పందన రాలే



(మొదటి పేజీ తరువాయి)
ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డ్స్ కు ఇంత స్పందన రాలేదని చెప్పారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎస్. హరీష్ మాట్లాడుతూ సినీ నటి జయసుధ ఛైర్మన్ గా 15 మందితో గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరిని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గద్దర్ అవార్డ్స్ కు అన్ని కేటగిరీలకు కలిపి 1,248 నామినేషన్లు అందినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 21 వ తేదీ నుండి నామినేషన్ల స్క్రీనింగ్ ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. ఈ గద్దర్ అవార్డులకుగాను వివిధ క్యాటగిరిల ఎంట్రీలకు గాను వచ్చిన నామినేషన్ల స్క్రీనింగ్ ప్రక్రియ గురించి సభ్యులు చర్చించారు. ఈ పురస్కారాలకు వ్యక్తిగత క్యాటగిరి లో 1172, ఫీచర్ ఫిలిం, బాలల చిత్రాలు, డెబిట్ చిత్రాలు, డాక్యుమెంటరీ/లఘుచిత్రాలు, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర క్యాటగిరిలలో 76 దరఖాస్తులు వచ్చినట్టు జ్యూరి తెలిపింది.

# మళ్ళీ రాజ్ తరుణ్ లావణ్యా రచ్చ

## మా ఇల్లును లావణ్య ఆక్రమించిందంటూ రాజ్ తరుణ్ పేరెంట్స్ ధర్నా





**హైదరాబాద్, మహా:** లావణ్య, రాజ్ తరుణ్ రచ్చ మళ్లీ మొదలైంది.. రాజ్ తరుణ్ నన్ను మోసం చేశాడని ఇప్పటికే లావణ్య పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరోసారి ఈ వ్యవహారం తెరపైకి వచ్చింది. తాజాగా లావణ్య ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. లావణ్య ఇంటి ముందు రాజ్ తరుణ్ తల్లిదండ్రుల నిరసన చేశారు. తమను ఇంట్లోకి అనుమతించడం లేదని రాజ్ తరుణ్ తల్లి దండ్రులు ఆందోళనకు దిగారు. అయితే ఒక 15 మందిని రాజ్ తరుణ్ తలదండ్రులు తీసుకొచి దాడి చేశారని లావణ్య ఆరోపిస్తుంది. లావణ్య మాట్లాడుతూ.. మధ్యాహ్నం రాజ్ తరుణ్ తల్లిదండ్రులు ఒక 15 మందిని తీసుకొచ్చారు. నన్ను జుట్టు పట్టుకుని ఇంట్లో నుండి బయటకి తీసుకొచ్చారు. మా ఇంటి ముందు సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు. మా తమ్ముడి పై క్రికెట్ బ్యాట్ తో దాడి చేశారు. రాజ్ తరుణ్ ప్రోద్బలంతోనే వాళ్ల పేరెంట్స్ మనుషులను తీసుకొచ్చి ఈ దాడి చేయించారూ.. రాజ్ తరుణ్ ను ఇక వదిలి పెట్టను, కోర్ట్ మెట్లు ఎక్కిస్తా.. 15 సంవత్సరాల నుండి నేను ఈ ఇంట్లో ఉంటున్నాను.. అంటూ లావణ్య చెప్పుకొచ్చింది. రాజ్ తరుణ్ పేరెంట్స్ మాట్లాడుతూ.. "లావణ్య ఉంటున్న ఇల్లు రాజ్ తరుణ్ ది. రాజ్ తరుణ్ కష్టపడి ఇల్లు కట్టుకున్నాడు. రాజ్ తరుణ్ ని ఇక్కడ ఉండనివ్వడం లేదు, మమల్ని కూడా ఉండనివ్వలేదు. మేము ఒక ఇంట్లో, రాజ్ తరుణ్ ఇంకో ఇంట్లో ఉంటున్నాం. రెండు ఇళ్లకు రెంట్ రాజ్ తరుణ్ కడుతున్నాడు. సొంత ఇల్లు ఉండి కూడా మేము రెంట్ లు కట్టుకుంటూ బయట ఎందుకు ఉండాలి.? మేము నడవలేని స్థితిలో ఉన్నాము. నా కొడుకు సినిమా లు తీసి కట్టుకున్న ఇల్లు ఇది. లావణ్య మా ఇంటిని పాడు చేస్తుంది.. అసాంఘిక చేష్టలు జరుగుతున్నాయి.. మా ఇల్లు మాకు కావ్వాలి" అంటూ రాజ్ తరుణ్ పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేశారు.

# భూభారతి చట్టం నేటి నుండి అమలు

## సేవలు ప్రారంభించనున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### భూ సమస్యల పరిష్కారంలో ఇది అత్యంత కీలకం






(మొదటి పేజీ తరువాయి)
ఈ చట్టం ద్వారా, భూముల సంబంధిత వివాదాలను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**భూ భారతి చట్టం ముఖ్యాంశాలు**

భూ భారతి చట్టం, తెలంగాణలో భూముల సమస్యలను పరిష్కరించడానికి రూపొందించబడింది. ఈ చట్టం ప్రకారం, రాష్ట్రంలోని పలు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయి. ఈ సదస్సుల ద్వారా, ప్రజలకు భూ భారతి చట్టం గురించి అవగాహన కల్పిస్తారు. ఈ నేపథ్యంలో నారాయణ్‌పేట జిల్లా మద్దూర్ మండలంలోని కాజాపురం గ్రామంలో ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడానికి మంత్రి శ్రీనివాసరెడ్డి సిద్ధమయ్యారు.

**ప్రయోగాత్మకంగా ప్రారంభం**

ఈ చట్టాన్ని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా భూముల సంబంధిత వివాదాలను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలు ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తారు. దీంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించబడతాయి. ఈ సదస్సులలో, ప్రజలు తమ భూములపై ఉన్న సమస్యలను, వివాదాలను ప్రభుత్వ అధికారులకు తెలియజేయవచ్చు. ఈ విధంగా, ప్రజలతో నేరుగా సంబంధం ఏర్పడుతుంది. వారి సమస్యలను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.

**కోర్టు పరిధిలో ఉన్న భూములు**

భూ భారతి చట్టం ప్రకారం, కోర్టు పరిధిలో ఉన్న భూముల మినహా ప్రతి దరఖాస్తును మే 1వ తేదీ నుంచి పరిష్కరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇది ప్రజలకు ఒక మంచి అవకాశం, ఎందుకంటే వారు తమ భూములపై ఉన్న వివాదాలను త్వరగా పరిష్కరించుకోవచ్చు. ఈ చట్టం ద్వారా తెలంగాణలో భూముల సమస్యలు తగ్గుతాయని ప్రజలు ఆశిస్తున్నారు. భూములపై ఉన్న వివాదాలు, అన్యాయాలు, ఇతర సమస్యలు పరిష్కరించబడితే, ప్రజలు సంతోషంగా జీవించగలుగుతారు.

# టోక్యోలో సీఎం రేవంత్‌కు భారత రాయబారి విందు

## జపాన్‌కు చేరుకున్న సీఎం రేవంత్ టీమ్



(మొదటి పేజీ తరువాయి)
టోక్యో, ఒసాకా, హిరోషిమా, మౌంట్ ఫుజి ప్రాంతాల్లో సీఎం రేవంత్ బృందం పర్యటించనుంది. ఒసాకా వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా జపాన్‌లోని ప్రముఖ కంపెనీలు, పారిశ్రామికవేత్తలతో సమావేశాలు నిర్వహించి.. రాష్ట్రంలో పెట్టుబడులు, సాంకేతిక సహకారంపై చర్చలు జరపనున్నారు. బుధవారం నారిటా ఎయిర్‌పోర్ట్‌లో రేవంత్ టీం సభ్యులు దిగుతారు. 17న ఉదయం సోనీ గ్రూప్, జెట్రో, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్‌తో సమావేశమవుతారు. సాయంత్రం తోషిబా ఫ్యాక్టరీని సందర్శిస్తారు. 18న టోక్యోలో గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. అనంతరం టోక్యో గవర్నర్‌తో భేటీ అవుతారు. టయోటా, ఐసిన్, ఎన్టీటీ సీఈవోలతో చర్చలు జరుపుతారు. సుమిదా రివర్ ఫ్రంట్‌ను కూడా సందర్శిస్తారు. 19న మౌంట్ ఫుజి, అరకురయామా పార్క్‌లను సందర్శించి, ఒసాకాకు బయల్దేరుతారు. 20న కిటాక్యూషు మేయర్‌తో సమావేశమవుతారు. సీఎం విదేశీపర్యటనల ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులు తెలంగాణకు తీసుకువస్తున్నారు.

# గేమ్ చేంజర్‌గా రాజీవ్ యువ వికాసం



(మొదటి పేజీ తరువాయి)
ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు ఇంత పెద్ద మొత్తంలో స్వయం ఉపాధి పథకాలకు ఏనాడు ఏ ప్రభుత్వం కేటాయింపులు చేయలేదని తెలిపారు. కొలువుల కోసం కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత 10 సంవత్సరాలపాటు నిరుద్యోగుల ఆశలు నెరవేరలేదని అన్నారు. ఓవైపు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూనే మిగిలిపోయిన నిరుద్యోగుల కోసం స్వయం ఉపాధి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందన్నారు. రాజీవ్ యువ వికాసం ద్వారా ఆర్థికంగా సామాజికంగా రాష్ట్రంలోని యువతకు సహాయపడేందుకు బ్యాంకర్లు తోడ్పాటును అందించాలన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో సంపద సృష్టించబడుతుందన్నారు. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ మొదలు కమిషనర్ల వరకు ఈ పథకం రూపకల్పన, ఎంపికైన వారికి శిక్షణ పై తీవ్ర కసరత్తు చేసినట్టు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం 6,000 కోట్లు ఖర్చు పెడుతుంది బ్యాంకర్లు 1,600 కోట్లు లింకేజీ ఇచ్చేందుకు ముందుకు రావాలన్నారు. ఈ పథకంలో బ్యాంకర్లు ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా మీకు మంచి పేరు దక్కుతుందని, యువ వికాసం పథకం కింద లబ్ధి పొందే యువకులకు వ్యాపారం చేసుకోవడం, లాభాలు సాధించడం పైన అధికారులు కనీసం మూడు రోజుల నుంచి 15 రోజుల వరకు శిక్షణ ఇస్తారని, వ్యాపారంలో ఇబ్బందులు ఏర్పడితే శిక్షణ సంస్థలు మద్దతు ఇస్తాయని బ్యాంకర్లకు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో కమర్షియల్ బ్యాంకులు మాత్రమే ఉంటాయి మరికొన్ని ప్రాంతాల్లో రూరల్ బ్యాంకులు ఉంటాయి. ఈ పథకం విజయవంతం చేసేందుకు బ్యాంకర్లు పరస్పరం సహకరించుకోవాలని సూచించారు. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో కలెక్టర్లు బ్యాంకర్లతో త్వరలో సమావేశం నిర్వహించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. అర్హులకు సాంక్షన్ లెటర్లు అందజేసిన తర్వాత రాష్ట్రస్థాయిలో మరోసారి సమావేశం నిర్వహిస్తామన్నారు. రాజీవ్ యువ వికాసంలో లబ్ధిదారులకు ప్రభుత్వ వాటా విడుదల చేయగానే, బ్యాంకర్లు లింకేజీ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, ఎస్టీ సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్, బీసీ సంక్షేమ శాఖ సెక్రెటరీ శ్రీధర్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్, అన్ని శాఖల బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# మీరనుకున్నంత సాఫ్ట్ కాదు

- ఎర్రబెల్లి దయాకర్.. మిమ్మల్ని కాంగ్రెస్ క్యాడర్ పొలిమేర వరకు తరిమికొడతారు
- పాలకుర్తిని వదిలివెళ్లం.. అత్తా కోడళ్ల సిన్మా చూపిస్తాం
- నీ దోపిడీ అంతా కక్కిస్తాం.. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిప్పులు





**వరంగల్, మహా:** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ నాయకులను తక్కువ అంచనా వేయొద్దన్నారు. కాంగ్రెస్ నాయకుల జోలికి వస్తే పొలిమేర వరకు తరిమికొడతామని హెచ్చరించారు. ఎర్రబెల్లి వయస్సుతో పాటు హుందాతనాన్ని కాపాడుకోవాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరని ఊరు ఉండదన్నారు. కాంగ్రెస్ సత్తా ఏంటో లోకల్ బాడీ ఎన్నికల్లో చూపిస్తాం..అక్కడ చూసుకుందాం.. మీ సత్తా ఏంటో?.. మా సత్తా ఏంటో అంటూ ఎమ్మెల్యే యశస్విని మాస్ వార్నింగ్ ఇచ్చారు. బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడిన యశస్విని రెడ్డి.. అమ్మాయి చిన్నగా ఉంది.. సాఫ్ట్ గా ఉందని అనుకోకండి. మీకు అంతా ఇంట్రెస్ట్ ఉంటే అత్తకోడళ్ళ సినిమా, సిరియల్ చూపిస్తా. ఇంకోసారి అత్తకోడళ్ళు అని మాట్లాడితే మర్యాదగా ఉండదు.. అందరికీ కుటుంబాలు ఉన్నాయి. పాలకుర్తినీ దోచుకుంది, దాచుకుంది బీఆర్ఎస్, మాజీ మంత్రి ఎర్రబెల్లి కాదా? బీఆర్ఎస్ నేతలు భూ కబ్జాలు, దందాలు చేసి ప్రజలు సొమ్ము దోచుకున్నారు. మీ ఇండ్లలో పెళ్ళాలు.. బిడ్డలు.. అత్తకోడలు లేరా?...మా ఇంట్లోనే ఎందుకు తొంగిచూస్తున్నారు. మేంఆడోళ్ళం కాదు... ఆడ పులులం. అత్తకోడళ్ళు పార్టీ కాపాడుకుంటూ పాలకుర్తినీ అభివృద్ధి చేస్తున్నారు. పాలకుర్తిని వదిలేపెట్టి వెళ్లను ... నీ అంతా చూసే పోతా. మా కాంగ్రెస్ నేతల పావుగా వాడుకుంటున్న వారిని అంతాకూడా చూస్తా. గెలిచినప్పటి నుంచి మమ్మల్ని ఏడిపిస్తున్నారు... తప్పకుండా గుణపాఠం చెప్తా. కోవర్టులను ఏరిపారేస్తాం. ఎమ్మెల్యే గా గెలిచాక పాలకుర్తికి చాలా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నాం. హైదరాబాద్ వెళ్లి ఫ్యామిలీతో కాకుండా నిధుల కోసం సీఎంను పదే పదే కలుస్తాను. అభివృద్ధి కాకుండా పచ్చకామెర్లు ఉన్నవాళ్లకు అంతా పచ్చ కామెర్లలాగానే కనిపిస్తుంది అని ఎర్రబెల్లికి మాస్ వార్నింగ్ ఇచ్చారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.

# మా ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయి

## కూల్చితే కూలిపోయే ప్రభుత్వం మాది కాదు: మంత్రి శ్రీధర్‌బాబు



**మహా :** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఆ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టే చెప్పిందన్నారు. గాంధీ భవన్ లో మీడియాతో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ, నకిలీ వీడియోస్, ఫొటోలు అన్ని వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నాయని, భూముల విషయం కోర్టుల పరిధిలో ఉన్నందున ఏమీ మాట్లాడలేమన్నారు. ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్టప్రకారం ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. నెమళ్లు జనావాసాల్లోకి రావడం సర్వసాధారణమని, బీజేపీ, బీఆర్ఎస్ కలిసే కుట్ర పన్నుతున్నట్లు భావిస్తున్నామన్నారు. రాష్ట్ర బీజేపీ నేతలు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే ఈ భూములపై ప్రధాని మోదీ మాట్లాడారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారని, కూలగొడితే కూలిపోయే ప్రభుత్వం మాదీ కాదన్నారు.

# అన్‌లిమిటెడ్ ట్రావెల్ ఆఫర్

## ఏడాదికి మూడు వేల టోల్ ఫీజు

## పరిశీలిస్తున్న కేంద్ర ప్రభుత్వం

**మహా :** రహదారులపై టోల్ వసూలును మరింత సులభతరం చేయడంలో భాగంగా కేంద్రప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకొచ్చేందుకు యోచిస్తున్నట్టు తెలుస్తుంది. టోల్ చార్జీలలో సగటున 50 శాతం వరకు రాయితీ కల్పించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్టు సమాచారం. అందులో భాగంగా రూ. 3 వేలు చెల్లించి ఏడాది పాటు టోల్ రుసుం చెల్లించకుండా ప్రయాణించేలా ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం అందుతోంది. ఈ మొత్తాన్ని ఒకేసారి చెల్లించిన కార్లు ఏడాది పాటు జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలతో పాటు రాష్ట్ర రహదారులపై కూడా ఎంచక్కా చక్కర్లు కొట్టవచ్చు. ఈ మొత్తాన్ని ఫాస్టాగ్ అకౌంట్ నుంచి చెల్లించాల్సి ఉంటుంది. అంతేకాదు, కాలపరిమితి ముగియనున్న టోల్ బూత్‌ల సంఖ్యను కూడా తగ్గించే యోచనలో ఉన్నట్టు తెలుస్తున్నది. అయితే, దీనికి రోడ్లు, రహదారులు నిర్మించిన కాంట్రాక్టర్లు, సంస్థలతో ముందుగా చేసుకున్న ఒప్పందాలు ఈ పాలసీ అమలుకు అడ్డంకిగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ అడ్డంకి అధిగమించేందుకు సదరు సంస్థలు, ఏజెన్సీలతో కేంద్ర రోడ్డు, రవాణా మంత్రిత్వ శాఖాధికారులు రెండుసార్లు చర్చలు జరిపినట్టు సమాచారం. అంతేకాదు, ఈ పథకం పరిధిలోకి రావాలని రాష్ట్రాలతో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం.

**మే 1 నుంచి శాటిలైట్ టోల్ సిస్టమ్!**

ఇకపై టోల్‌ప్లాజాల వద్ద వేచి ఉండాల్సిన అవసరం లేదు. గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన కష్టాలు కూడా తీరనున్నాయి. టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు మే 1 నుంచి శాటిలైట్ ఆధారిత టోల్ విధానాన్ని కేంద్రప్రభుత్వం అమల్లోకి తీసుకురానున్నది. ఈ విధానాన్ని మొదట కొన్ని రూట్లలో అమలు చేయనున్నారు.

# తదుపరి చీఫ్ జస్టిస్‌గా బీఆర్ గవాయి

## కేంద్ర న్యాయశాఖకు జస్టిస్ ఖన్నా లేఖ

## మే 13న రిటైర్మెంట్ కానున్న సిజెఐ సంజీవ్ ఖన్నా



**మహా:** భారత అత్యున్నత ధర్మాసనం సుప్రీంకోర్టుకు ప్రస్తుతం చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాగా సంజీవ్ ఖన్నా ఉన్నారు. అయితే.. ఆయన మే నెల 13న రిటైర్మెంట్ కానున్నారు. ఈ క్రమంలో తన తదుపరి చీఫ్ జస్టిస్‌గా బీఆర్ గవాయి పేరును సిఫారసు చేస్తు.. కేంద్ర న్యాయశాఖకు జస్టిస్ ఖన్నా లేఖను రాశారు.ఈ క్రమంలో జస్టిస్ గవాయి ఖన్నా రిటైర్మెంట్ మరుసటిరోజున నూతన చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాగా బాధ్యతలు స్వీకరించనున్నారు. జస్టిస్ గవాయి మే నెల 14వ తేదీన భారత దేశ 52వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. జస్టిస్ బీఆర్ గవాయి పూర్తి పేరు.. భూషణ్ రామకృష్ణ గవాయ్. ఆయన పేరును న్యాయ మంత్రిత్వ శాఖకు సిజెఐ సంజీవ్ ఖన్నా సిఫార్సు చేశారు. జస్టిస్ గవాయి.. మహారాష్ట్రలోని అమరావతిలో నవంబర్ 24, 1960న జన్మించారు. అదే విధంగా... 1985లో తన న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. 1987లో బాంబే హైకోర్టులో ఇండిపెండెంట్ గా ప్రాక్టీస్ స్టార్ట్ చేశారు. అయితే.. అంతకు ముందే ఆయన మాజీ అడ్వకేట్ జనరల్ మరియు హైకోర్టు న్యాయమూర్తి దివంగత రాజా ఎస్ భోంస్లేతో కలిసి పనిచేశారు. గవాయి.. 1992 ఆగస్టులో బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌లో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. ఆతర్వాత.. 2000లో అదే బెంచ్‌కు గవర్నమెంట్ ప్లీడర్ గాను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియమితులయ్యారు. జస్టిస్ గవాయ్ నవంబర్ 14, 2003న బాంబే హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ తర్వాత 2005లోపూర్తిస్థాయిలో న్యాయమూర్తి గా బాధ్యతలు తీసుకున్నారు. ముంబైలోని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగాను, నాగ్‌పూర్, ఔరంగాబాద్, పనాజీలలో బెంచ్‌లలో పనిచేశారు. మే 24, 2019న సుప్రీంకోర్టు జస్టిస్ గా పదోన్నతి పొందారు. ఈక్రమంలో జస్టిస్ గవాయి.. మే 14న భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు తీసుకుని.. 2025, నవంబర్ 23న పదవీ విరమణ వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు.

# భారీగా పట్టుబడ్డ డ్రగ్స్

## పోలీసులకు చిక్కిన మాజీ సీఎస్ పుత్రుడు

**మహా :** డ్రగ్స్ సరఫరాను నిర్మూలించేందుకు పోలీసులు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. ఎప్పటికప్పుడు సోదాలతో డ్రగ్స్ సరఫరా చేసే వారి గుండెల్లో గుబులు పుట్టిస్తూనే ఉన్నారు. తెలంగాణను డ్రగ్స్ రహితంగా మార్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. పక్కా సమాచారాలతో వెళ్లి మరీ డ్రగ్స్‌లను స్వాధీనం చేసుకోవడంతో పాటు.. డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిని పట్టుకుంటున్నారు. డ్రగ్స్ కేసులో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని ఓ పక్క పోలీసులు హెచ్చరిస్తుంటే.. మరోవైపు ఇదేమీ తమకు పట్టవన్న చందంగా డ్రగ్స్ సరఫరాకు పాల్పడుతున్నారు కొందరు వ్యక్తులు. తాజాగా నగరంలో మరోసారి పెద్ద ఎత్తున డ్రగ్స్ పట్టుబడటం సంచలనంగా మారింది. అయితే డ్రగ్స్ సరఫరా చేస్తున్న వ్యక్తి గురించి తెలిసి పోలీసులు షాక్ అవ్వాల్సిన పరిస్థితి. ఇంతకీ సిటీలో ఎక్కడ డ్రగ్స్ పట్టుబడింది.. డ్రగ్స్ తీసుకొచ్చిన వ్యక్తి ఎవరు.. ఎక్కడి నుంచి తెచ్చాడో ఇప్పుడు చూద్దాం. నగరంలోని గచ్చిబౌలి పరిధిలోని శరత్ సిటీ మాల్‌లో పెద్దఎత్తున డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. అక్కడ డ్రగ్స్ సరఫరా జరుగుతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం వెళ్లింది. దీంతో ఎంతో రహస్యంగా డ్రగ్స్‌ను పట్టుకునేందుకు అక్కడకు చేరుకున్నారు. ప్రతీ ఒక్కరిపై నిఘా పెట్టారు. చివరకు ఓ వ్యక్తి అనుమానస్పదంగా కనిపించడంతో అతడిని పట్టుకుని సోదాలు జరిపారు. ఆ వ్యక్తి వద్ద భారీ ఎత్తున డ్రగ్స్ లభ్యమైంది. నిందితుడు ఎక్కడి నుంచి వచ్చాడు అనేదానిపై పోలీసులు ఆరా తీశారు. అయితే మాదకద్రవ్యాలతో పట్టుబడ్డ వ్యక్తి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడని.. అంతే కాకుండా ఉత్తరప్రదేశ్ మాజీ సీఎస్ కుమారుడిగా గుర్తించారు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. అసలు ఎక్కడి నుంచి డ్రగ్స్ తీసుకువచ్చాడు.. ఎవరికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడనే దానిపై సంబంధిత అధికారులు ఆరా తీస్తున్నారు. అధికారుల విచారణలో ఎలాంటి విషయాలు బయటకు వస్తాయో వేచి చూడాలి. అయితే ఎక్కడిక్కడ డ్రగ్స్ సరఫరాను అడ్డుకుంటున్నప్పటికి ఎక్కడో చోట ఇలా డ్రగ్స్ పట్టుబడటం పోలీసులకు పెను సవాల్ అనే చెప్పుకోవచ్చు..

# మూడు రోజులు జాగ్రత్త

## ఎండలతో పాటే వానలూ దంచికొడతాయి

## ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

**మహా:** తెలంగాణాలో భిన్న వాతావరణ పరిస్థితులు నమోదవుతున్నాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విపరీతమైన ఎండలు కొడుతున్నాయి. బయటకు రావాలంటే భయపడేలా మండుతున్నాయి. అంతలోనే మధ్యాహ్నం ప్రాంతంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోతోంది. ఉన్నట్లుండి మేఘాలు కమ్ముకుని.. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వానలు పడుతున్నాయి. రానున్న మూడు రోజులు ఇదే పరిస్థితి పరిస్థితి నెలకొంటుందని వాతావరణ శాఖ సూచించింది. ఒకవైపు తీవ్రమైన ఎండలతో పాటు ఉత్తర తెలంగాణాలోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్స్ జారీ చేసింది. మిగితా జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే ఛాన్స్ ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో ద్రోణి , ఉపరితల చక్రవాత ఆవర్తనం తో రాష్టానికి వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. అధిక ఎండలతో గాలిలో తేమ శాతం పెరిగి, అక్కడక్కడ క్యూమిలో నింబస్ మేఘాలు ఏర్పడి వర్షం కురిసే ఛాన్స్ ఉన్నట్లు తెలిపింది. 18 వ తేదీ వరకు) తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. రాగల మూడు రోజులలో గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమేపీ రెండు నుండి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది. తెలంగాణలోని మూడు రోజుల పాటు కొన్ని జిల్లాలలో ఉరుములు మెరుపులతో పాటు గంటకు 30 నుండి 40 కి మీ వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగా రెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. అదిలాబాద్, కొమరం భీమ్ అసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాలలో అధికంగా ఎండలు ఉంటాయి. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, నాగర్ కర్నూల్ జిల్లాలలో గురువారం వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

# సింగరేణి చరిత్రలో నవశకం

## ఒడిశాలో సింగరేణి నైనీ బ్లాక్ గనిని ప్రారంభించిన భట్టి విక్రమార్క

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అభినందనలు.. సింగరేణి అంటే ఇక నేషనల్






**హైదరాబాద్, మహా:** సింగరేణి చరిత్రలో నైనీ గని ప్రారంభం ఒక సువర్ణాధ్యాయం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అధికారులతో కలిసి ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ ను భట్టి విక్రమార్క వర్చువల్ గా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒడిశాలో సింగరేణి విస్తరణ తెలంగాణకు గర్వకారణం అన్నారు. ఇది సింగరేణికి మాత్రమే కాదు తెలంగాణ రాష్ట్రానికి ఇది ఒక ఆనందకర సందర్భం అన్నారు. సింగరేణి విశ్వవ్యాప్త విస్తరణకు నైనీ బ్లాక్ ప్రారంభం తొలి మెట్టు అని, ప్రజాపాలనలోనే నైనీ బొగ్గు బ్లాక్ పై ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రజాపాలనలో ఇతర రాష్ట్రాలకు సింగరేణిని విస్తరిస్తామన్నారు. బొగ్గుగని ఏర్పాటుకు సహకరించిన ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాంఝీ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, ధర్మేంద్ర ప్రధాన్ కు భట్టి ధన్యవాదాలు తెలిపారు.

**ఉపరితల గనుల్లో ఇదే అతిపెద్దది**

ఒడిశాలోని నైనీ గనిలో 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు భావిస్తున్నారు. ఏడాదికి కోటి టన్నుల చొప్పున 38ఏళ్లపాటు తవ్వకాలు చేపట్టనున్నారు. ప్రస్తుతమున్న ఉపరితల గనుల్లో ఇదే అతిపెద్దది. నైనీలో అత్యంత నాణ్యమైన జీ10 రకం బొగ్గు ఉన్నట్టు అంచనా. కాగా, తెలంగాణ కాకుండా తొలిసారి ఇతర రాష్ట్రాల్లో బొగ్గు తవ్వకాలు చేపట్టబోతోంది సింగరేణి. ఇప్పటివరకు తెలంగాణకే పరిమితమైన సింగరేణి.. ఇప్పుడు ఒడిశా రాష్ట్రంలో అడుగుపెడుతోంది. నైనీ బొగ్గు గనిలో తవ్వకాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఒడిశాలోని నైనీ గనిని 2016లో సింగరేణికి కేటాయించింది . అన్ని అనుమతులు సాధించి తవ్వకాలు ప్రారంభించడానికి తొమ్మిదేళ్ల సుదీర్ఘకాలం పట్టింది. సింగరేణికి ఉన్న ఉపరితల గనుల్లో ఇదే అతిపెద్దది. ఇక్కడ 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. అత్యంత మేలైన జీ10 రకం బొగ్గు ఇక్కడ ఉన్నట్టు గుర్తించింది సింగరేణి. ఏడాదికి కోటి టన్నుల చొప్పున 38ఏళ్లపాటు ఇక్కడ బొగ్గు తవ్వితీయనున్నారు.

**సింగరేణి చరిత్రలో కొత్త అధ్యాయం.. ప్రపంచ సంస్థగా ఎదగాలని కిషన్ రెడ్డి ఆకాంక్ష**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో కేంద్ర ప్రభుత్వం, బొగ్గు మంత్రిత్వ శాఖ తరపున, ఈ బొగ్గు బ్లాక్ నిర్వహణలో ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మొత్తం సింగరేణి కుటుంబం విజయం సాధించాలని, రాబోయే అనేక మైలురాళ్లను అధిగమించాలని కోరుకుంటున్నట్లు కిషన్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా వెల్లడించారు.

**కొత్త శకానికి నాంది: సీఎం రేవంత్ రెడ్డి**

ఒడిశాలోని అంగుల్ జిల్లాలోని నైనీ గని ప్రారంభించడం ద్వారా సింగరేణి కొత్త శకానికి నాంది పలికిందని ముఖ్యమంత్రి ఒక సందేశంలో పేర్కొన్నారు. సింగరేణి సంస్థ చరిత్రలో మొదటిసారి బయటి రాష్ట్రంలో బొగ్గు తవ్వకాలు ప్రారంభించడం అభినందనీయమన్నారు. నైనీ బ్లాకులో బొగ్గు తవ్వకాలను ప్రారంభించిన నేపథ్యంలో సింగరేణి సంస్థకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు. దాదాపు 136 ఏళ్లుగా తవ్వకాలు సాగిస్తూ రాష్ట్రానికి వెలుగులు పంచుతున్న తెలంగాణ సింగరేణి, రాష్ట్రం బయట ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాకులో తవ్వకాలు ప్రారంభించి భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణ సీఎంవో ట్వీట్ చేసింది.

# సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో మరోసారి ఈడీ సోదాలు

## గతంలో జరిపిన సోదాల్లో 11 కోట్ల 62 లక్షల విలువైన బంగారం, నగదు సీజ్

## రూ.113.32 కోట్ల విలువైన ఆస్తులు సీజ్



**మహా :** నగరంలో ఈడీ దాడులు మరోసారి కలకలం రేపాయి. సురానా, సాయి సూర్య డెవలపర్స్ లో ఈడీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, జూబ్లీహిల్స్, మాదాపూర్ లో సురానా గ్రూప్ ఛైర్మన్, ఎండీ డైరెక్టర్ ఇళ్ళలో అధికారులు సోదాలు నిర్వహించారు. సురానా గ్రూప్ మూడు బ్యాంకులకు రూ. 3,986 కోట్లు ఎగ్గొట్టింది. రుణాలు తిరిగి చెల్లించకపోవడంపై సీబీఐ మూడు కేసులు నమోదు చేసింది. సురానాకు అనుబంధంగా సాయి సూర్య డెవలపర్స్ పనిచేస్తోంది. 2021 ఫిబ్రవరిలో సురానా కంపెనీలో జరిగిన ఈడీ సోదాల్లో రూ. 11 కోట్ల 62 లక్షల విలువైన బంగారం, నగదు సీజ్ చేశారు. సురానా గ్రూప్ అనుబంధ సంస్థలపై పీఎంఎల్ఏ కేసు కూడా నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు దాడులు చేశారు.

**రెండోసారి ఈడీ సోదాలు..**

సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ అధికారులు రెండోసారి సోదాలు చేశారు. సురానా ఇండస్ట్రీస్ లిమిటెడ్, మెసర్స్ సురానా కార్పొరేషన్ లిమిటెడ్, మెసర్స్ సురానా పవర్ లిమిటెడ్, కంపెనీల ఇద్దరు ప్రమోటర్లు, ఇతర అనుబంధ సంస్థలపై పీఎంఎల్ఏ కింద ఈడీ కేసు నమోదు చేసింది. దీంతో కంపెనీ ఎండి దినేష్ చంద్ సురానా, విజయ్ రాజ్ సురానా, డమ్మీ డైరెక్టర్లు ఆనంద్ ప్రభాకరన్‌లను 2022లో ఈడీ అధికారులు అరెస్టు చేశారు. తాజాగా మరోసారి సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో అధికారులు సోదాలు చేశారు. మూడు ప్రభుత్వ రంగ బ్యాంకులకు రూ. 3,986 కోట్లు సురానా గ్రూప్ కుచ్చుటోపి పెట్టింది. తీసుకున్న రుణాలు చెల్లించకపోవడంతో మొండి బకాయిలుగా కంపెనీ మారింది. బ్యాంకులకు రుణాలు చెల్లించకపోవడంపై బెంగళూర్ సీబీఐ మూడు కేసులు నమోదు చేసింది.

**ఇలా మోసం చేశారు**

గతంలో సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీలకు చెందిన రూ.113.32 కోట్ల విలువైన స్థిరచరాస్తులను తాత్కాలికంగా ఈడీ అధికారులు జప్తు చేశారు. తమ బంధువులు, సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీ ఉద్యోగులను డైరెక్టర్లుగా నియమించి దినేష్ చంద్ సురానా బ్యాంకులను మోసం చేశారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నారు. సురానా గ్రూప్ కేమన్ ఐలాండ్‌తో పాటు బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్‌లలో డమ్మీ డైరెక్టర్లను నియామకం చేసి ఆయా కంపెనీల్లోకి బ్యాంకు రుణాలను సురానా మళ్లించారు. సింగపూర్‌లో నాలుగు కంపెనీలు స్థాపించి వస్తువుల ఎగుమతి చేసి ఆ డబ్బును సురానా భారతదేశంలో అందుకున్నారు. దారి మళ్లించిన నిధులలో కొంత భాగాన్ని వివిధ బినామీ, కంపెనీల పేర్లలో చరాస్తులు, స్థిరాస్తులను కొనుగోలు చేయడానికి ఉపయోగించినట్టు ఈడీ అధికారులు నిర్ధారించారు. అయితే ఉదయం నుంచి సాయంత్రం వరకు సోదాలు కొనసాగినప్పటికీ పూర్తి వివరాలు బయటకు రాలేదు

# ఆదిలాబాద్ జిల్లాలో స్కూల్ పిల్లలపై విషప్రయోగం

- ఇచ్చోడ మండలం ధర్మసాగర్ పాఠశాలలో దారుణం
- 30 మంది పిల్లలకు తప్పిన పెనుముప్పు

**ఆదిలాబాద్, మహా:** ఆదిలాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. ఇచ్చోడ మండలం ధర్మపురిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విష ప్రయోగం జరిగింది. విద్యార్థులు తాగే నీటి ట్యాంక్‌లో దుండగులు పురుగుల మందు కలిపారు. మధ్యాహ్న భోజన సామగ్రిపై కూడా పురుగుల మందులు చల్లారు. బుధవారం వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పాఠశాలకు వరుసగా మూడు రోజులు సెలవులు ఉండటంతో పాఠశాలలోని వంట గదికి సిబ్బంది తాళాలు వేసుకుని వెళ్లారు. సెలవుల అనంతరం పాఠశాలకు వచ్చిన సిబ్బంది వంట చేసేందుకు పాత్రలు కడిగే సమయంలో దుర్వాసన, నురగలు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పాఠశాల హెడ్ మాస్టర్, సిబ్బంది చుట్టుపక్కల చూడగా పురుగుల మందు డబ్బా కనిపించింది. అలాగే తాగు నీటి ట్యాంక్‌లోనూ పురుగుల మందు కలిపినట్లుగా సిబ్బంది గుర్తించారు. దీంతో అప్రమత్తమైన పాఠశాల సిబ్బంది.. విద్యార్థులను తాగునీటి కుళాయిల వైపు వెళ్లకుండా చూశారు. మధ్యాహ్న భోజనం వండలేదు. ఈ ఘటనపై ఉపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.



# అధికారులను జైలుకి పంపిస్తాం

- మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వాఖ్యలు...
- రేవంత్‌రెడ్డి తీరుతో అధికారులు జైలుకు వెళ్ళే అవకాశం

**మహా;** హెచ్‌సీయూ భూముల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్న తీరుతో అధికారులు జైలుకు వెళ్లే అవకాశముందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశాన్ని నిర్వహించగా, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, బీఆర్ఎస్ గజ్వేల్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యంతో మరో డ్రామాకు తెర లేపారని, ప్రస్తుతం ఇస్తున్న సన్నబియ్యంలో 40% నూకలే ఉంటున్నాయని, నాణ్యమైన సన్నబియ్యాన్ని ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగా, ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్నవారిలో ఇద్దరి మృతదేహాలను వెలికితీసి చేతులు దులుపుకొన్నారని, సహాయక చర్యల పేరిట ఇంకెన్నిరోజులు కాలయాపన చేస్తారని ఎక్స్ వేదికగా హరీశ్ రావు ప్రశ్నించారు.

# పార్లమెంట్ హాజరు, ప్రశ్నలు, చర్చల్లో మన ఎంపీలు

## టాప్‌లో ఈటల, తర్వాతి స్థానంలో చామల..

## హాజరులో 100 శాతం చామల, 95 శాతం కొండా



**మహా :** ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంట్ సమావేశాలు కీలకమైనవి. ఇవి చట్టాలను రూపొందించడానికి, ప్రభుత్వం జవాబుదారీతనాన్ని కలిగి ఉండటానికి, ప్రజల సమస్యలను చర్చించటానికి పార్లమెంట్ ముఖ్య వేదిక. పార్లమెంట్ సమావేశాలలో దేశంలోని ముఖ్యమైన సమస్యలు, సామాజిక అంశాలు, ఆర్థిక పరిస్థితులు, ఇతర జాతీయ ప్రాముఖ్యత కలిగిన విషయాలపై సభ్యుల మధ్య చర్చలు జరుగుతాయి. దీని ద్వారా ప్రజల అభిప్రాయాలు ప్రభుత్వానికి తెలుస్తాయి. ప్రభుత్వ విధానాలు, చర్యలపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తారు. పార్లమెంట్ సభ్యులు సభ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనటంతో పాటు చట్టాలు రూపొందించడం, ప్రభుత్వ విధానాలపై చర్చించడం వంటి ముఖ్యమైన విధులను నిర్వర్తించడం చాలా ముఖ్యం. తెలంగాణ నుంచి 17 మంది ఎంపీలు ప్రాతినిథ్యం వహిస్తున్న సగంతి తెలిసిందే. కాంగ్రెస్ నుంచి 8 మంది ఎంపీలు, బీజేపీ నుంచి 8 మంది, ఎంఐఎం నుంచి ఒకరు ఎంపీగా ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అయితే పార్లమెంట్ సమావేశాలకు తెలంగాణ ఎంపీల హాజరు శాతం, అడిగిన ప్రశ్నలు, చర్చల్లో పాల్గొనటంపై ఆసక్తికర వివరాలు వెల్లడయ్యాయి. జూన్ 2024 నుంచి 4 ఏప్రిల్ 2025 మధ్య పార్లమెంట్ సమావేశాలకు కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి 100 శాతం హాజరయ్యారు. ఆ తర్వాత బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి 95 శాతం హాజరు నమోదు చేశారు. మరో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అత్యధికంగా 80 ప్రశ్నలు వేసి 91 శాతం సమావేశాలకు హాజరయ్యారు. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ చర్చల్లో టాప్‌లో ఉన్నారు. ఆయన 21 చర్చల్లో పాల్గొన్నారు. నల్గొండ ఎంపీ రఘువీర్ అతి తక్కువ హాజరుతో పాటుగా.. తక్కువ ప్రశ్నలు, చర్చల్లో పాల్గొన్నారు.

**తెలంగాణ ఎంపీల హాజరు శాతం, అడిగిన ప్రశ్నలు, పాల్గొన్న చర్చలు ఇలా..**

- చామల కిరణ్ కుమార్ రెడ్డి (కాంగ్రెస్): 79 ప్రశ్నలు, 100 శాతం హాజరు, 17 చర్చలు
- రఘునందన్ రావు (బీజేపీ) 46 ప్రశ్నలు, 97.05 శాతం హాజరు, 7 చర్చలు
- కొండా విశ్వేశ్వర్ రెడ్డి (బీజేపీ) 18 ప్రశ్నలు, 95.58 శాతం హాజరు, 6 చర్చలు
- అసదుద్దీన్ ఒవైసీ (ఏఐఎంఐఎం): 54 ప్రశ్నలు, 92.64 శాతం హాజరు, 21 చర్చలు
- మల్లు రవి (కాంగ్రెస్): 28 ప్రశ్నలు, 92.64 శాతం హాజరు, 10 చర్చలు
- గోడం నగేష్ (బీజేపీ) 40 ప్రశ్నలు, 92.64 శాతం హాజరు, 4 చర్చలు
- ఈటల రాజేందర్ (బీజేపీ) 80 ప్రశ్నలు 91.17 శాతం హాజరు, 9 చర్చలు
- వంశీ కృష్ణ ( కాంగ్రెస్) 31 ప్రశ్నలు, 89.70 శాతం హాజరు, 7 చర్చలు
- డి.కె. అరుణ (బీజేపీ) 73 ప్రశ్నలు 88.23 శాతం హాజరు, 14 చర్చలు
- అరవింద్ ధర్మపురి (బీజేపీ) 59 ప్రశ్నలు, 88.23 శాతం హాజరు, 2 చర్చలు
- సురేష్ షెట్కార్ (కాంగ్రెస్) 62 ప్రశ్నలు, 86.76 శాతం హాజరు , 5 చర్చలు
- రఘురామ్ రెడ్డి (కాంగ్రెస్) 56 ప్రశ్నలు, 85.29 శాతం హాజరు, 9 చర్చలు
- కడియం కావ్య (కాంగ్రెస్) 31 ప్రశ్నలు, 83.82 శాతం హాజరు, 5 చర్చలు
- బలరాం నాయక్ (కాంగ్రెస్) 13 ప్రశ్నలు, 72.05 శాతం హాజరు, 3 చర్చలు
- కుందూరు రఘువీర్ (కాంగ్రెస్) 8 ప్రశ్నలు, 72.05 శాతం హాజరు, 0 చర్చలు

ROBOTICS TECHNOLOGIES
WWW.ROBOTICSTECHNO.COM

WWW.ROBOTICSTECHNO.COM

# URGENT JOB OPENINGS FOR
## HUMAN RESOURCES (HR) SPECIALISTS

**FREE FULLY AIR-CONDITIONED (AC) WOMEN'S HOSTEL**

**SALARY** : RS. 14,000/- PER MONTH
VERY LIMITED HOSTEL VACANCIES

**QUALIFICATION** : BACHELORS

**EXPERIENCE** : FRESHERS

- FREE HOSTEL ACCOMMODATION NEARBY OFFICE
- FREE FULLY AIR-CONDITIONED (AC) WOMEN'S HOSTEL
- SALARY HIKE: AFTER COMPLETING 6 MONTHS
- HR SPECIAL INCENTIVES & BONUSES
- FREE WI-FI, TV & QUALITY FOOD IN THE HOSTEL
- WORKING DAYS: MONDAY TO FRIDAY (US TIMINGS) ONSITE
- WEEK-OFFS: SATURDAY & SUNDAY
- JOB LOCATION: BANJARA HILLS, HYDERABAD
- EXCELLENT ENGLISH COMMUNICATION REQUIRED



**INDIA BRANCH**
43/A/1, RD NO. 12, UNION BANK ATM LANE MLA COLONY, BANJARA HILLS HYDERABAD-34

**TEXAS BRANCH**
423 W WHEATLAND RD, SUITE 103A, DUNCANVILLE
TEXAS 75116-4605. UNITED STATES

**VERMONT BRANCH**
69 ALLEN ST RUTLAND
VERMONT 05701, UNITED STATES

**OKLAHOMA BRANCH**
322 N 3RD AVE,
DURANT, OKLAHOMA 74701,
UNITED STATES

**NEBRASKA BRANCH**
639 5 LOCUST ST,
GRAND ISLAND
NEBRASKA 68801,
UNITED STATES

**INTERVIEWS TIMINGS**
**11 AM TO 1 PM**

HR RECRUITER PHONE
**95159 79925**

OFFICE PHONE:
**99085 31646, 80196 01108**

## INTERVIEWS ADDRESS
43/A/1, RD NO. 12 UNION BANK ATM LANE, MLA COLONY BANJARA HILLS, HYDERABAD - 34

### నేషనల్ హెరాల్డ్ కేసులో తమ అధినేతలపై..
## చార్జిషీట్ కు కాంగ్రెస్ నిరసన

- ఏఐసీసీ పిలుపు మేరకు ఆదిలాబాద్ లో ధర్నా నిర్వహించిన పార్టీ
- కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో నిరసన ప్రదర్శన




**ఆదిలాబాద్ మహా :** నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ , రాహుల్ గాంధీలపై ఈడీ ఛార్జ్ షీట్ నమోదు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ఏఐసీసీ టీపీసీసీ పిలుపు మేరకు బుధవారం పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పట్టణం లోని ఆయన క్యాంపు కార్యాలయం నుండి నిరసన ర్యాలీ చేపట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం , ఈడీ కి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ఎప్పుడు పాత బడి పోయిన కేసులో మోదీ ఈడీ అత్యుత్సాహంతో తమ నేతలను ఆ కేసులో దోషులుగా చిత్రీకరించేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.బీహార్ లో రానున్న ఎన్నికలలో తమ కూటమి గెలవ బోతుందని ఏదో చేసి అక్కడ ప్రభావం చూపించాలన్న ఎత్తుగడలో భాగమే ఈ తప్పు డు కేసులన్నారు. వెంటనే వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ తడాఖా చూపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బాధలో బాసటగా..

### కంది శ్రీనివాస రెడ్డి పరామర్శలు, ఆర్థిక సాయాలు





**ఆదిలాబాద్ మహా :** కుటుంబ సభ్యులను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్నవారికి, ఆప్తులకు దూరమై దిగులుతో ఉన్నవారికి అనారోగ్యంతో బాధ పడుతున్నవారికి ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ధైర్యంగా చెబుతున్నారు. బాసటగా నిలుస్తున్నారు. మంగళవారం భోరజ్ మండల కేంద్రంలో పలువురి నివసాలకు వెళ్లి పరామర్శించారు. వైద్య ఖర్చుల కోసం కిందరికి ఆర్థిక సాయాలు అందించారు. అనంతరం రాత్రి పట్టణంలోని రిమ్స్ ఆసుపత్రిని సందర్శించారు. కాంగ్రెస్ నాయకురాలు దేశెట్టి ప్రభావతి తల్లితో పాటు పలువురు పేషంట్లను పరామర్శించారు.రిమ్స్ డైరక్టర్ జైసింగ్ రాథోడ్ మాట్లాడి రోగులకందుతున్న వైద్య సేవలపై ఆరా తీసారు.

## రాజ్యంగ పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయం : కంది శ్రీనివాస రెడ్డి

### భోరజ్ మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీ

**ఆదిలాబాద్ మహా :** భారత రాజ్యంగ పరిరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ జైబాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమాన్ని తీసుకు వచ్చిందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. పార్టీ ఆదేశాల ప్రకారం మండల కేంద్రాలలో భారత రాజ్యంగ పరిరక్షణ ర్యాలీ చేపడుతున్నామని తెలిపారు.ఈ సందర్భగా భోరజ్ మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో రాజ్యంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. ఎస్సీ ఎస్టీ బీసీలు మైనారిటీలు పేదలు బడుగు బలహీన వర్గాలు అనుభవించే రిజ




ర్వేషన్లు తొలగించేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఎస్సీ ఎస్టీ బీసీలు మైనారిటీలు పేదలు బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచిస్తుందన్నారు. అందుకే కాంగ్రెస్ గొప్పతనం తెలిపేందుకు జై బాపు, కేంద్ర హోంమంత్రి నిండు లోక్ సభలో రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బీఆర్ అండేద్కర్ ను అవమానించేలా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జై భీం రాజ్యంగ పరిరక్షణకు జై సంవిధాన్ నినాదాలు ఎత్తుకున్నట్టు తెలిపారు. ఓవైపు కేంద్రంలోని బీజేపీ కుట్రలను ఎండగడుతూనే మరోవైపు తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణ , జైనథ్ , భోరజ్ మండలాలకు చెందిన కాంగ్రెప్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



### సన్నబియ్యం పంపిణీతో లబ్దిదారుల కళ్లల్లో ఆనందం

**నిరుపేద ఇంట్లో భోజనం చేసిన కంది శ్రీనివాసరెడ్డి**



**ఆదిలాబాద్ మహా :** ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తూ వారి ఇళ్లల్లో సంతోషం నింపిందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం భోరజ్ మండలకేంద్రంలో సన్నబియ్యం లబ్దిదారుని ఇంట్లో భోజనం చేసారు. ఆదిలాబాద్ పట్టణ ,స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి గ్రామంలోని దళిత కుటుంబానికి చెందిన బర్కుంటి అడెల్లు లలిత దంపతుల నివాసానికి వెళ్ళి సన్నబియ్యంతో వండిన ఆహారంతో వారిచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కారణంగానే పేదలమైన తాము ధనికులు తినే సన్న బియ్యంతో వండిన అన్నాన్ని తింటున్నామని గ్రామంలోని పేదలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తమకు సన్న బియ్యం సరఫరా చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వాన్ని కూలుస్తామన్న బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ ఫైర్

### కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో నిరసన ప్రదర్శన.. బీఆర్ఎస్ నాయకులారా ఖబడ్దార్ అని హెచ్చరిక




**ఆదిలాబాద్ మహా :** తెలంగాణలో ప్రజలెన్నుకున్న ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కూలుస్తామన్న కొత్త ప్రభాకర్ రెడ్డి పై రాజద్రోహం కేసు పెట్టాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి డిమాండ్ చేసారు. బుధవారం పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పట్టణంలో ఆయన నిరసన ప్రదర్శన చేపట్టారు.కేసీఆర్ కేటీఆర్ కొత్త ప్రభాకర్ రెడ్డి ల ఫ్లెక్సీలు పట్టుకుని వ్యతిరేకంగా నినాదాలు చేసారు.కేసీఆర్ కేటీఆర్ అండచూసుకుని రెచ్చిపోయి మాట్లాడుతున్న కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేలను కొని ప్రభుత్వాన్ని కూలుస్తామని మాట్లాడటం వారి అహంకారానికి నిదర్శన మన్నారు.ప్రజలకు సన్న బియ్యం ఇస్తున్నందుకు కూలుస్తారా ..మంచి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకూ కూలుస్తారో సమాధానం చెప్పాలన్నారు. ఇలాంటి మాటలు మాట్లాడే బీఆర్ఎస్ నాయకులారా ఖబడ్దార్ అని హెచ్చరించారు. మీ చర్యల పట్ల ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ రవాణాను.. కట్టడి చేయడానికి సాండ్ బజార్

- ఆదిభట్లలో సాండ్ బజారును ప్రారంభించిన ఎమ్మెల్యే
- ఇంటి నిర్మాణాల కోసం అందుబాటులో ఇసుక
- పేద ప్రజలకు అందుబాటులో సరసమైన ధరలో



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా :** ఆదిభట్లలో సాండ్ బజారును ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సాండ్ బజార్ ను ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని ఆదిభట్ల మున్సిపాలిటీలో టీజీఎండిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వినియోగదారులకు సరసమైనా ధరలో ఇసుక ధరలు అందుబాటులో ఉంటాయాని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణా ను కట్టడి చేయటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాండ్ బజార్ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని అన్నారు... వినియోగ దారులకు వీలుగా వారి అవసరాల మేరకు ఇసుక డోర్ టూ డోర్ డెలివరిని కూడా చేస్తుందన్నారు. ఎక్కడ అవినీతికి తావులేకుండా పక్కడబందిగా సాండ్ బజార్ కేంద్రాలను నిర్వహిస్తాం అన్నారు..దొడ్డు ఇసుక ప్రతి మెట్రిక్ టన్నుకు 1600 రూపాయలు, సన్న ఇసుక 1800 రూపాయలకే అందిస్తున్నట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. 24/7 బుకింగ్ సౌకర్యం ఉంటుందని, 365 రోజులు ఇదే ధరకు లభిస్తుందని తెలిపారు.సుమారు 1600 లారీలతో ఎక్కడకి కావలన్న ఇసుక రవాణా జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజల సంక్షేమం కోసజం పనిచేస్తుందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ తో పేదవాడి కడుపు నింపుతున్నామని అన్నారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చబోతున్నామని అన్నారు.త్వరలోనే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేస్తామని తెలిపారు. ఇచ్చిన హామీలు నెరవేర్చటానికి సంవత్సరం ఆలస్యం అయినా విషయం వాస్తవమే అని కానీ కెసిఆర్ ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేయటమే ఈ ఆలస్యానికి కారణమని అన్నారు. కెసిఆర్ చేసిన అప్పులకు మిత్తిలు కడుతు రాష్ట్రాన్ని అభివృద్ధి చెయటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సార్థ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, మహా :** హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో, తుమ్మనపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. తూకం యంత్రాలు, తేమ యంత్రాలు పనితీరును పరిశీలించారు. కల్లాల వద్ద సన్నాలు, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా ఏర్పాటు చేయాలని సూచించారు. సేకరించిన వివరాలను, మిల్లింగ్ కు పంపే ధాన్యం వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. నిర్దిష్ట తేమ శాతానికి రాగానే ధాన్యం కొనుగోలు చేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కట్టింగు, కోతలు లేకుండా కొనుగోళ్లు జరపాలని అన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 48 గంటల్లోగా రైతులకు ధాన్యం వచ్చేలా ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలకు వచ్చే మహిళలకు, ఉపాధి హామీ కూలీలకు 'ఆరోగ్య మహిళ'



ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మెడికల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, తహసీల్దార్ కనకయ్య, ఎంపిడిఓ సునీత, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈఓ సౌమ్య ఉన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్, మహా :** రైతులు క్షేమంగా ఉండాలి.. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500రూపాయల బోనస్ అందిస్తుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో డి సి ఓ సౌజన్యంతో సొసైటీ (పాక్స్) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు. అనంతరం వర్ధన్నపేట టౌన్ పరిధిలోని ఫిరంగి గడ్డ నందు మల్లికార్జున గ్రామీఖ్య సంఘం (ఐకెపి) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత




ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ... రైతులకు రైతు భరోసా అందిస్తూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. రైతులకు నష్టం కలగకుండా, కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూసుకోవాలని అన్నారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం, సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ఇందులో భాగంగానే సన్న వడ్లకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పాక్స్ చైర్మన్ రాజేష్ ఖన్నా, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ఐకెపి నిర్వాహకులు జిల్లా అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

### రేషన్ లో ప్లాస్టిక్ బియ్యం సరఫరా ప్రచారం అవాస్తవం

**-జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేని**

**ములుగు, మహా :** రేషన్ షాపుల్లో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురిచేసి సమాజంలో అశాంతి సృష్టించాలనే దురుద్దేశంతో కొంతమంది సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అట్టి అకౌంట్ హోల్డర్లపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు.

### విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా :** తాళ్లపల్లిగూడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ విద్యావేత్త, డా యస్ కె బిక్షపతి అధ్వర్యంలో బుధవారం లయన్స్ క్లబ్ సహకారంతో, మంచాల మండల విద్యాధికారి రాందాసు సమక్షంలో పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేసి, 12 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. విద్యార్థులు దృష్టి లోపం లేకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు చేసుకోవాలని అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో క్రమంగా కంటి పరీక్షా శిబిరాలు ఏర్పాటుకు పరిశీలిస్తామని మంచాల మండల ఎంఈఓ రాందాసు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సూర్య, డా. యం యస్ రెడ్డి, ఉపాధ్యాయులు, కోఆర్డినేటర్ అశ్వాల బాల్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎన్సీఎల్ కళాశాలలో చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వవిద్యాలయం స్పాట్ అడ్మిషన్స్

**హుజూర్ నగర్, మహా :** శ్రీ కంచి కామకోటి పీఠం శంకరాచార్య స్వాములవారిచే స్థాపించబడి, 30 సంవత్సరములకు పైగా నిర్వహింపబడుతున్న శ్రీ చంద్రశేఖరేంద్రసరస్వతి విశ్వమహావిద్యాలయం డీమ్డ్ యూనివర్సిటీ లో 202526వ సంవత్సరానికి గాను ఇంజనీరింగ్, ఆయుర్వేదం, మేనేజ్మెంటు మరియు ఇతర యూజీ పీజీ కోర్సులలో ప్రవేశాలు ప్రారంభమైనవి. 19 వతేదీ ఏప్రిల్ 2025 న మట్టపల్లి నాగార్జున సిమెంట్ లిమిటెడ్ వారి జూనియర్ కళాశాల లో ఉదయం 10 గంటల నుండి స్పాట్ అడ్మిషన్ నిర్వహించబడుతుంది. రాబోయే 2025 26 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థినీ విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోగలరు. ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా మెరిట్ స్కాలర్షిప్ విధానంలో విద్యార్థులకు ప్రవేశాలు, శాకాహారభోజనం, జిమ్, ఆధునిక క్రీడాస్థలం, విద్యార్థినీ విద్యార్థులకు విడివిడిగా చక్కని వసతి సౌకర్యాలు, ఆకర్షణీయమైన ప్లేస్మెంట్స్, అధునాతన పరిశోధనావకాశాలతో పాటు ఇప్పటికే చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల తోబుట్టువులకు ప్రత్యేక తగ్గింపు ఫీజులు ఉంటాయి. కంచి యూనివర్సిటీ లో 70 శాతానికి పైగా ఇంజనీరింగ్ విద్యార్థులు తెలుగు వారే కంచి యూనివర్సిటీ మద్రాసు నగరానికి దాదాపు 70 కిలోమీటర్ల దూరంలో తిరుపతికి వంద కిలోమీటర్ల దూరంలో నెలకొని ఉన్నది. యూనివర్సిటీ అంతటా తెలుగు వాతావరణం నెలకొని ఉంటుంది. యోగా, ఆయుర్వేదం, భారతీయ సంస్కృతీ సంప్రదాయములకు




చెందిన పలు అంశాలలో శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ కార్యక్రమంలో కంచి విశ్వవిద్యాలయం వారు పాల్గొని యూనివర్సిటీలో నడపబడుతున్న వివిధ కోర్సులను గురించిన వివరాలు అందించడమేగాక, అర్హత మరియు ఆసక్తి కలిగిన విద్యార్థినీ విద్యార్థులకు తక్షణమే స్పాట్ అడ్మిషన్ కూడా కల్పించబడుతుందని, సూర్యాపేట, హుజూర్నగర్ నియోజకవర్గం పరిసర ప్రాంత విద్యార్థినీ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది. సదరు సమావేశానికి హాజరుకాలేని వారు కంచి యూనివర్సిటీ వెబ్ సైట్ www. kanchiuniv.ac.in ను సందర్శించగలరు. ఆన్లైన్లో అప్లికేషన్ ఏ విధంగా పూర్తి చేయాలి, మార్కుల ఆధారంగా తగ్గింపు ఫీజు ఎంత మొదలైన సమాచారం కోసం యూనివర్సిటీ ఆఫీసు 9629032323, 9629001144, 8098001630 (ఆయుర్వేద కోర్సు) నంబర్లను, మరిన్ని వివరాల కోసం విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ డా.దండిభొట్ల నాగేశ్వరరావు (9655035217) వారిని సంప్రదించగలరు.

# ప్రజా హక్కుల రక్షణ కమ్యూనిస్టుల బాధ్యత

## - యర్రా శ్రీకాంత్ సంస్మరణ సభలో కమ్యూనిస్టు నేతలు




**ఖమ్మం మహా :** ప్రజా హక్కుల పరిరక్షణ కమ్యూనిస్టు పార్టీల ప్రధాన బాధ్యత అని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు స్పష్టం చేశారు. మధురైలో జరిగిన 24వ పార్టీ మహాసభల్లో ఆహారం, నివాసం, ఉపాధి, విద్య, ఆరోగ్యం, వృద్ధాప్యంలో పింఛన్లను పథకాలుగా కాకుండా హక్కులుగా గుర్తించాలని తీర్మానించామని తెలిపారు. ఈ తీర్మానాల అమలుకు ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, అలాంటి ఉద్యమాలకే అంకితమైపోయిన యర్రా శ్రీకాంత్ కు ఇది నిజమైన నివాళి అని అన్నారు. బుధవారం ఖమ్మం శ్రీటౌన్ బోస్ బొమ్మ సెంటర్లో జరిగిన యర్రా శ్రీకాంత్ సంస్మరణ సభలో రాఘవులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్వేచ్ఛావాణిజ్యంపై ఆంక్షలు విధిస్తున్నారని, హెచ్ 1బీ వీసాలు, గ్రీన్ కార్డులపై కూడా నిషేధ చర్యలు తీసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిణామాల వల్ల ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య రంగంలో తీవ్ర ప్రభావం పడుతుందని చెప్పారు.

**కష్టకాలంలో గుర్తొచ్చేది కమ్యూనిస్టులే - తమ్మినేని**

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ట్రంప్ చర్యల వల్ల చైనా ఉత్పత్తులపై భారీ పన్నులు విధిస్తున్నారని, దీనిపై ప్రధాని మోడీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. ప్రపంచ వాణిజ్య వ్యావస్థపై అమెరికా ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. "బతుకే భారమయ్యే రోజుల్లో కాపాడేది కమ్యూనిస్టులే" అని వ్యాఖ్యానించారు.

**దోపిడీ, అసమానతలపై ఉద్యమాలు అవసరం – జాన్ వెస్లీ**

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ దోపిడీ, అసమానతలపై తీవ్ర పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. శాస్త్రీయ ఆలోచనలు పెరుగుతున్న తరుణంలో మూఢనమ్మకాలు, మనువాద ధోరణులకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలతో మమేకమై నడిచిన యర్రా శ్రీకాంత్ వంటి నాయకుడు పోవడం కమ్యూనిస్టు ఉద్యమానికి నష్టం అని పేర్కొన్నారు. ఈ సంస్మరణ సభలో సీపీఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్ బాబూరావు, తెలంగాణ రాష్ట్ర నాయకులు ఎస్. వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, బండారు రవికుమార్, మచ్చా వెంకటేశ్వర్లు, బుగ్గవీటి సరళ, గుర్రం ఉమామహేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు, ఇతర నేతలు పాల్గొన్నారు. యర్రా శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యుల్లో భార్య సుకన్య, కుమారులు రంజిత్, శ్రవంత్, జ్ఞానేశ్, సోదరులు రమేష్, గోపి పాల్గొన్నారు.

## నగర పురవీధుల్లో శ్రీ గోవిందరాజుల స్వామి పెద్ద రథం



**వరంగల్, మహా ;** శ్రీశ్రీశ్రీ గోవిందరాజ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పెద్ద రథోత్సవం నాలుగో రోజు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఎల్లంబజార్ లో ప్రారంభమై సత్య హాస్పిటల్ మీదుగా గిర్మాజిపేట బొడ్రాయి నుండి హనుమండ్ల గుడి వద్దకు చేరుకోంది. ఈ రథోత్సవం కార్పోరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో దేవాలయ ఈఓ మిట్టపల్లి భాస్కర్ విద్యుత్ ఏఈలు ముదిరాజు రథసారథి చింతాకుల సునీల్, రథసారదుల సారాధ్యంలో మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికారు. అనంతరం కార్పొరేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గోవిందరాజ స్వామి రథోత్సవం శతాబ్దాల కాలంగా వస్తున్న ఆచారం అని దీనికి అన్ని కులాల వారు సహకరిస్తూ వస్తున్నారని కొనియాడారు ముఖ్యంగా ముదిరాజులు ఎండకు ఓర్చుకొని వారి వారి పనులను సైతం మానుకొని స్వామివారి కట్టడికి తలొగ్గి గోవిందరాజస్వామి వారి సేవలో పునీతులు అవుతున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ యాట సత్యనారాయణ ఆదినారాయణ పర్వ శ్రీనివాస్, వేణు, నరహరి, మదల్ ,శివ ,రాజేష్, గోవిందు ,సాగర్ ,అరుణ్ ,అర్చకులు వేణు స్వామి ,మధు స్వామి, రాముస్వామి ,కిరణ్ ,స్వామి, మురళి ,గూడ శారద ,గుల్లపల్లి రామకృష్ణ ,దౌడు నాగరాజు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తక్షణమే బ్యాంకు శాఖ ఏర్పాటు చేయాలి



**పరకాల, మహా :** హనుమకొండ జిల్లా, పరకాల నియోజకవర్గ దామెర మండలం లో భారతీయ జనతా పార్టీ దామెర మండల అధ్యక్షులు వెల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయచందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దామెర మాజీ సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి,బత్తుల సుమంత్ తో కలిసి హనుమకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి దామెర మండల కేంద్రంలో తక్షణమే బ్యాంకు శాఖ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లుగా దామెర మండల కేంద్రంగా కొనసాగుతున్నా,ఇప్పటికీ బ్యాంకింగ్ సదుపాయాలు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ నక్సలైట్ బెదిరింపుల కారణంగా వరంగల్ పట్టణానికి తరలించబడిందని తెలిపారు. అప్పటి నుండి ఇప్పటి వరకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేకపోవడం గ్రామీణాభివృద్ధిని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని ప్రజల ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే దామెరలో బ్యాంకు శాఖను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం దామెర మండలంలో తహసీల్దార్, ఎం పి డి ఓ,పోలీస్ స్టేషన్ వంటి కీలక ప్రభుత్వ శాఖలు ఉన్నప్పటికీ,బ్యాంక్ లేకపోవడం వల్ల లాదెళ్ల, కోగిల్వాయి, సింగరాజుపల్లి, వెంకటాపూర్, ఒగులాపూర్ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,రైతులు, డ్వాక్రా సభ్యులు, చిన్న వ్యాపారులు, పింఛన్ దారులు, ఉద్యోగులు అందరికీ బ్యాంకు లేనిదే అనేక సమస్యలు ఎదురవుతున్నాయని స్పష్టం చేశారు.తక్షణమే బ్యాంకు శాఖ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ని విజ్ఞప్తి చేసింది.ఈ విషయం పై కలెక్టర్ స్పందించి, సంబంధిత బ్యాంక్ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## శ్రీ యువక్రాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**కరీంనగర్, మహా :** సామాజిక కార్యకర్త, బీజేవైఎం రాష్ట్ర నాయకులు యువ క్రాంతి జన్మ దినోత్సవాన్నిపురస్కరించుకొని శ్రీ యువ క్రాంతి ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం సప్తగిరి కాలనీలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కంటి వైద్యులు రమణ చారి హాజరై ముందుగా శ్రీ యువ క్రాంతి ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించారు. తదనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. శ్రీ యువ క్రాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడంఅభినందనీయమన్నారు. అన్ని దానాల్లోకెల్లా రక్తదానమే గొప్పదని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి , నిండు ప్రాణాన్ని కాపాడడానికి రక్తదానం ఎంతో దోహదపడుతుంద న్నారు. శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన 44 మంది యువకులను డాక్టర్ రమణా చారి ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తుమ్మల రమేష్ రెడ్డి, ప్రమోద్ రావు, భూపతి రావు, శివాలయం అరుణ్, శ్యామ్, హరీష్, శివ పాల్గొన్నారు.

## జై బాబు జై భీమ్ జై సంవిదాన్

**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సదర్శాపురం గ్రామంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, ఆదేశానుసారం. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ సుంకిశాల అనిల్ ఆధ్వర్యంలో సదర్శపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, వ్యవస్థలని భారత రాజ్యాంగాన్ని కాలరాస్తూ ప్రజలకు కావలసిన సమాన హక్కులను స్వేచ్ఛలను అవమానపరుస్తూ పరిపాలన చేస్తుంది. ఈ సందర్భంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పైన ఉందని, భారత రాజ్యాంగాన్ని కాపాడాలనే దృఢ సంకల్పం తో కాంగ్రెస్ పార్టీ మహాత్మ గాంధీ అనుసరించిన శాంతి, అహింస సిద్ధాంతాలను అస్త్రాలుగా చేసుకొని, రాజ్యాంగం లోని ఆర్టికల్స్ వివరిస్తూ, గ్రామంలోని ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగుతున్నది, జై బాపు జై భీమ్ జై




సంవిధన్ కార్యక్రమం అని మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా కార్యదర్శి, మందుల సురేష్, అన్నారు. ఈ కార్యక్రమంలో సదర్శపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు, పల్లెర్ల భాస్కర్,సోషల్ మీడియ ఇంచార్జులు, బందెల రవి,పాలోజు శేఖర చారి, తీగల చంద్రయ్య, పర్రెపాటి పరిమేష్, గొట్టె మధు, తీగల యాదయ్య, పర్రెపాటి చిన్న బిక్షం,రాజుల బుచ్చినర్సు, పర్రెపాటి యాదయ్య, తీగల రామచంద్రు, తీగల సోమయ్య, తీగల ఎల్లయ్య, దొండ బిక్షమయ్య, అల్లే యాదయ్య, ఆకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎదిగె కొద్ది ఒదిగి ఉండాలి



**హుజూర్ నగర్ , మహా;** ఎదిగే కొద్దీ ఒదిగి ఉండాలని మఠంపల్లి మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మఠంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య జన్మదినం పురస్కరించుకొని మఠంపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇరుగు పిచ్చయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పిచ్చయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంలో బిఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు ఇస్లావత్ బాలాజీ నాయక్ పిచ్చయ్య కు జ్ఞాపకను అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల కమిటీల సభ్యులు, పలు గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కబ్జాకు గురవుతున్న వాగులను రక్షించండి



**అబ్దుల్లాపూర్ మెట్, మహా :** కబ్జా గురవుతున్న వాగులను రక్షించాలని సిపిఎం అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ ఎంఆర్ఓ ను కోరుతూ వినతి పత్రం అందించారు.. బుధవారం సిపిఎం అబ్దుల్లాపూర్ మెట్ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసీ ఏర్పుల నరసింహ మాట్లాడారు కబ్జాలకు గురవుతున్న వాగులను రక్షించాలన్నారు. అనాజ్ పూర్, లస్కర్ గూడ గ్రామాల రెవెన్యూ పరిధి లోని సంఘీ టెంపుల్ పైనుంచి వచ్చే కుమ్మరి వాగు కబ్జా గురైందన్నారు. అదేవిధంగా అనాజ్ పూర్ పోయే కల్వర్టు దగ్గర కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కుమ్మరి వాగు రాకుండా కాంపౌండ్ వాల్ నిర్మించారన్నారు. దీంతో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీళ్లను రాకుండా అడ్డంగా గోడ కట్టి ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లను ఆక్రమించారన్నారు.కావున అధికారులు వెంటనే స్పందించి కుమ్మరి వాగుకు అడ్డంగా నిర్మించిన గోడలను తొలగించి వాగులు రక్షించగలరని లేనిచో ఆందోళన చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు లింగస్వామి గుండె శివ, వెంకటేష్, మహేష్ రవి పాల్గొన్నారు.

## బీభత్సం సృష్టించిన వడగళ్ల వాన



**శాయంపేట, మహా :** మండలంలో మంగళవారం రాత్రి కురిసిన బీభత్సమైన వడగండ్ల వానకు,గాలి బీభత్సానికి పలు గ్రామాల్లో చెట్లు విరిగి రోడ్డుపై పడ్డాయి,అకాల వర్షం తో రైతులు తీవ్రంగా నష్టపోయారు.అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంటను కంటికి రెప్పలా కాపాడుకున్నారు.ఇక ఆ పంట చేతికొచ్చి అప్పులు తీరుతాయనే భరోసాతో కంటి నిండా నిద్రపోతున్న ఆ రైతులకు వడగండ్ల వాన శాపంగా మారింది. ఉరుములు,మెరుపులతో కురిసిన రాళ్ల వర్షానికి చేతికొచ్చిన పంట కింద రాలి పంట చేజారి పోవడం చేసిన అప్పులు ఎలా తీర్చాలనే బెంగతో గుండెపగిలేలా బాదుకుంటున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నేలపాలవడంతో ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మండల పరిధి లోని మైలారం, పెద్దకోడేపాక, కొప్పుల, పత్తిపాక, హుస్సేన్ పల్లి, శాయంపేట, గట్లకానిపర్తి, తహరాపూర్, కొత్తగట్టు సింగారం గ్రామాలలో మంగల వారం రాత్రి గాలివానకు 245మంది రైతుల 347ఎకరాల వరి చేను, 38మంది రైతుల 57 ఎకరాల మొక్కజొన్న, 15మంది రైతుల 30ఎకరాలు అరటి తోట దెబ్బతిన్నాయి.దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి గంగా జమున ఆదేశాల మేరకు అర్చన, అన్వేష, రాకేష్ ఏ ఈ ఓ లు సందర్శించి రైతులను ఓదార్చి జరిగిన పంట నష్టానికి నష్టపరిహారం వచ్చేలా కృషి చేస్తామని అన్నారు.ప్రభుత్వం స్పందించి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని లేకుంటే మాకు ఆత్మహత్యలే శరణమని రైతులు వాపోయారు.

## పోషణ పక్షం.. ఆరోగ్యమే లక్ష్యం

**ఆమనగల్లు, మహా :** చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించడం, గర్భిణులు, బాలింతలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా సమాజ శ్రేయస్సుకు దోహదపడలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో ఈ నెల 8 తేదీ నుండి పోషక పక్షోత్సవాన్ని నిర్వహిస్తుంది అందులో భాగంగా ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో ఈరోజు అంగన్వాడి కేంద్రంలో పోషక పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాధిక పౌష్టిక ఆహారం మరియు చిరుధాన్యాల గురించి తెలియజేయడం జరిగింది. పుట్టిన ప్రతి బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని, ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారం పెట్టాలని వారు సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి డాక్టర్ చరణ్ మరియు అలీమ్ హాజరై విటమిన్స్ మరియు ఇమ్యులైజేషన్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశా వర్కర్ మరియు అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయండి

**వరంగల్, మహా ;** స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో ఇండోర్ స్టేడియం ప్రాంతం లో సుమారు రూ.1 కోటి 50 లక్షల అంచనా వ్యయం తో నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను బుధవారం మేయర్ ఆకస్మికం గా తనిఖీ చేసి పనులు కొనసాగుతున్న తీరు పట్ల మేయర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులలో జాప్యం సరికాదని మేయర్ అన్నారు. పనులు త్వరితగతిన పుర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. స్విమ్మింగ్ పూల్ చుట్టు గ్రీనరీ ఏర్పాటు చేయాలని హార్టికల్చర్ అధికారిని మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ రమేష్, ఎం హెచ్ ఓ డా .రాజేష్, ఈ ఈ రవి కుమార్, డి ఈ రాజ్ కుమార్, ఏ ఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కు ముంచుకొస్తున్న నీటి ఎద్దడి

### అడుగంటిన భూగర్భ జలాలు.. ఆందోళన వ్యక్తం చేస్తున్న నగర వాసులు

**మహా :** హైదరాబాద్ లో నీటి కష్టాలు మొదలయ్యాయి. చాలా చోట్ల భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. జనవరి నుంచి మార్చి నెలాఖరుకే గ్రేటర్ లో భూగర్భ జలాలు 25 మీటర్ల కంటే ఎక్కువ లోతుకు చేరాయి. మే చివరి నాటికి ప్రమాదకర స్థాయిలో నీటి నిల్వలు మరింత పడిపోతాయని భూగర్భశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. వచ్చే నెలలో ఎండలు మరింత ముదిరే ప్రమాదం ఉన్నందున ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలో భూ గర్భ జలాలు అడుగంటినట్లు అధికారులు చెబుతున్నారు. గతేడాది జనవరితో పోలిస్తే.. ఈ ఏడాది జనవరిలో చాలా వరకు భూగర్భ జలాలు అడుగంటినట్లు గుర్తించారు. కూకట్ పల్లి ప్రాంతంలో అత్యధికంగా 25.9 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు వెళ్లినట్లు అధికారులు అంచనా వేశారు. మరోవైపు కూకట్ పల్లి జోన్ లో భారీ భవనాల నిర్మాణం వల్ల నీటి లభ్యత తగ్గిపోతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మే చివరి నాటికి ఇక్కడ పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉండే అవకాశం ఉందని భూగర్భజల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అత్యధిక ప్రాంతాల్లో గత ఏడాదికంటే భూగర్భ జలాలు గణనీయంగా తగ్గినట్లు భూగర్భ జల అధికారుల సర్వేలో తేలింది. గ్రేటర్ పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డు వరకు 53 ప్రదేశాల్లో భూగర్భ జలాల వివరాలను భూగర్భజల వనరుల శాఖ విశ్లేషించింది. ఈ విశ్లేషణలో గతేడాది జనవరి కంటే ఈ ఏడాది జనవరిలో భూగర్భ జల మట్టాలు 1.33 మీటర్లు తక్కువగా ఉన్నట్లు తేలింది. గ్రేటర్ హైదరాబాద్ నగర వ్యాప్తంగా 53 ప్రాంతాల్లో విశ్లేషించగా 33 ప్రాంతాల్లో భూగర్భ జలాలు తగ్గాయి. 2024 జనవరి కంటే జలాలు అడుగంటిపోగా మరో 20 ప్రాంతాల్లో మెరుగ్గా ఉన్నట్లు వెల్లడించారు. 2024 డిసెంబరు, ఈ ఏడాది జనవరి చివరి నాటికి హైదరాబాద్ నగరంలో 0.58 మీటర్ల మేర భూగర్భ జలాలు తగ్గినట్లు గుర్తించారు.

## వాసవి వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో వీల్ చైర్ బహుకారణ



**హుజూర్ నగర్, మహా;** హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ నందు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పోలిశెట్టి రూపారాణి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా వీల్ ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్ డాక్టర్ రవి హాస్పటల్ బృందం, రామనరేష్ వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు ,ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు (కొండలు) కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు ,బూరుగు శ్రీనివాసరావు ఉప్పలంచ సతీష్ గుడిపాటి ప్రవీణ స్వామి, గోపి ,మాసెట్టి చిరంజీవి ,చల్లా నిత్యశ్రీ, భూపతి శృతి, వరలక్ష్మి, చేపూరు పావని, చిలంచర్ల ,గీత తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలి

**వరంగల్, మహా ;** వరంగల్ జిల్లా కలెక్టరేట్లో బుధవారం సాయంత్రం పరకాల వర్ధన్నపేట శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కె ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల పురోగతి పై చర్చించారు. ఈ సందర్భంగా వారు ఆయా నియోజకవర్గాల్లోని గ్రామాల్లో భూభారతి చట్టం ప్రణాళికబద్ధంగా ప్రజల్లో గ్రామ సభల ద్వారా అవగాహన కల్పించే షెడ్యూల్ పై, ఇందిరమ్మ ఇళ్ల అర్హుల ఎంపిక, నేషనల్ గ్రీన్ హైవే ఏర్పాటులో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లింపు, ఎర్పోర్ట్ భూ సేకరణ పురోగతి తదితర అంశాలపై కులంకశంగా చర్చించారు.

## క్రియాశీల బిజెపి సభ్యుల సమావేశం

**ఆమనగల్ మహా :** ఆమనగల్ మున్సిపాలిటీ, మండలంలో బిజెపి పార్టీ క్రియాశీల సభ్యత్వ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి, మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి క్రియాశీల సభ్యత్వం విషయంపై అలాగే ఒకే దేశం ఒకే ఎన్నిక గురించి చర్చించడం జరిగింది. రేపు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల గురించి మాట్లాడడం జరిగింది. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. బిజెపి పార్టీ నాయకులు నిరంతరం ప్రజలలో ఉండే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు చేస్తూ ఉంటేనే పార్టీ గుర్తించే రానున్న రోజుల్లో పార్టీకి మంచి పేరు వస్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మాజీ జడ్పిటిసి కండె హరిప్రసాద్, ఆమనగల్ మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు ఎర్రవోలు శ్రీనివాస్, నాయకులు చెక్కల లక్ష్మణ్, సింగం సీనయ్య, గోరటి నర్సింహా, మొక్తల వెంకటయ్య, భగవాన్ రెడ్డి, విజయ్ కృష్ణ, కృష్ణ యాదవ్, కృష్ణ నాయక్, చెన్నకేశవులు, మహేష్, చెక్కల సాయి, కృష్ణ యాదవ్, మల్లేష్ యాదవ్, నరేందర్ రాథోడ్, నరేష్ నాయక్, శ్రీనివాస్, రవి రాథోడ్, ప్రశాంత్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక బంగారం కొనడం కష్టమే! తులం ఎంతంటే..



స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా భారీగా పెరిగిన బంగారం ధర ఇటీవలి కాలంలో తగ్గుముఖం పట్టినట్లే పట్టి తిరిగి ఈరోజు మళ్లీ పెరిగింది. త్వరలో తులం రూ.ఒక లక్షకు చేరుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో బుధవారం రోజున గోల్డ్ రేట్లు(Today Gold Rates) ఎలా ఉన్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం.

హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో ఒక తులం బంగారం ధరలు రూ.88,150 (22 క్యారెట్స్), రూ.96,170 (24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. మంగళవారం ధరలతో పోలిస్తే ఈ రోజు 10 గ్రాముల బంగారం ధర వరుసగా రూ.950, రూ.990 పెరిగింది.

చెన్నైలో బుధవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధరలు రూ.950, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.990 పెరిగింది. దీంతో గోల్డ్ రేటు రూ.88,150 (22 క్యారెట్స్ 10 గ్రామ్స్ గోల్డ్), రూ.96,170 (24 క్యారెట్స్ 10 గ్రామ్ గోల్డ్)కు చేరింది. దేశ రాజధాని నగరం ఢిల్లీలో బంగారం ధర నిన్నటితో పోలిస్తే పెరిగింది. ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్స్ పసిడి ధర రూ.950 పెరిగి రూ.88,300కు చేరుకోగా.. 24 క్యారెట్ల ధర రూ.990 పెరిగి రూ.96,320 వద్దకు చేరింది.

**వెండి ధరలు**

బంగారం ధరల మాదిరిగానే బుధవారం వెండి ధర(Silver Prices)ల్లోనూ మార్పులు కనిపించాయి. నిన్నటి ధరలతో పోలిస్తే వెండి కేజీపై రూ.200 పెరిగింది. దాంతో కేజీ వెండి ధర రూ.1,10,000 వద్దకు చేరింది.

# చైనా నడ్డి విరిసేలా అమెరికా కొత్త సుంకాలు



చైనా దిగుమతులపై 245 శాతం వరకు కొత్త సుంకాలను విధిస్తున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. ఇది అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధాన్ని మరింత పెంచినట్లయింది. ఇప్పటివరకు అమెరికా చైనాపై 145 శాతం సుంకాలు అమలు చేసేలా నిర్ణయం తీసుకుంది. కానీ ఇటీవల ఆ టారిఫ్‌లకు ప్రతిస్పందనగా 125 శాతం సుంకాలతో చైనా పావులు కదపడంతో అమెరికా తీవ్రంగా స్పందించింది. దాంతోపాటు చైనా ఎగుమతి చేసే అరుదైనా ఖనిజాలు, ఇతర వస్తువులపై ఆంక్షలు విధించడం యూఎస్ జీర్ణించుకోలేకపోతుంది. బీజింగ్ ఎగుమతి ఆంక్షలు, ప్రతీకార సుంకాలకు సమాధానం చెబుతూ వైట్‌హౌజ్ తాజాగా విడుదల చేసిన ఫ్యాక్ట్ షీట్ లో 245 శాతం సుంకాలు పెంచుతున్నట్లు నిర్ణయం తీసుకుంది.

**చైనా తాజా చర్యలు..**

చైనా నుంచి అమెరికా వెళ్లే అరుదైన ఖనిజాలు, మాగ్నెట్ల ఎగుమతిని మొత్తంగా నిలిపివేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. గాలిడోనియం, సమారియం, స్కాండియం, టెర్బియం, ఇత్రియం, డైస్ప్రోరియం, లుటేటియం వంటివి నిలిపివేత జాబితాలో ఉన్నాయి. దాంతో అమెరికాను చైనా నేరుగా కుంభస్థలంపైనే కొట్టిందని పరిశీలకులు అంటున్నారు. దీని ప్రభావం అమెరికా రక్షణ శాఖపై భారీగా ఉండనుందని చెబుతున్నారు. ముఖ్యంగా ఫైటర్ జెట్లు తదితరాల తయారీని ఇది తీవ్రంగా ప్రభావితం చేయడం ఖాయంగా కన్పిస్తోంది. ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తవుతున్న మొత్తం అరుదైన ఖనిజాల్లో ఏకంగా 70 శాతం వాటా చైనాదే! అమెరికా వాటా 11.4 శాతమే ఉండడం గమనార్హం.

**ఆర్థిక పరిణామాలు**

అమెరికా సుంకాలు చైనా ఎగుమతిదారులను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. లాభాల మార్జిన్లను గణనీయంగా తగ్గించాయి. కొన్ని సంస్థలు పూర్తిగా ఎగుమతులను నిలిపేశాయి. టెక్స్‌టైల్ కంపెనీలు యూఎస్‌కు ఎగుమతులను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు తెలిపాయి. సుంకాల ప్రభావం వల్ల లాభాలు భారీగా క్షీణించాయని పేర్కొన్నాయి. మరోవైపు వియత్నాం వంటి దేశాలు ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి. తగ్గిన ఎగుమతి ఆదాయాలు చైనా ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభమైన తయారీ రంగాన్ని బలహీనపరుస్తాయి. ఇప్పటికే ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలతో కుదేలైన పారిశ్రామికోత్పత్తి మరింత ఒత్తిడిని ఎదుర్కొంటుంది. ఆర్డర్లు తగ్గడంతో కొన్ని కర్మాగారాలు పరికరాలను విక్రయిస్తున్నాయి.

# కృత్రిమ మేధను నియంత్రించవచ్చా..?



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీలు వేగంగా అభివృద్ధి చెందుతున్నందున ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు వీటి నైతికత, భద్రత, సృజనాత్మక పరిధి, ఆర్థిక వృద్ధిని ఎలా సమతుల్యం చేయాలో తర్జనభర్జన పడుతున్నాయి. ఇప్పటివరకు కొన్ని దేశాల్లోనే ఏఐ గవర్నెన్స్‌కు సంబంధించిన స్పష్టమైన విధానాలున్నాయి. సామాజిక భద్రత, మానవ హక్కులు, ఆర్థిక శ్రేయస్సుకు ప్రాధాన్యమిస్తూ కృత్రిమ మేధను నియంత్రించడానికి ఖచ్చితమైన చట్టాలను అమలు చేస్తున్నాయి. ఇంకొన్ని దేశాలు వ్యూహాత్మక విధాన ఫ్రేమ్‌వర్క్‌లతో ముసాయిదా చట్టాన్ని అభివృద్ధి చేస్తున్నాయి.

**ఏఐ నియంత్రణపై ప్రపంచ దేశాలు ఇలా..**

- చైనా ఏఐ అల్గారిథమ్‌ల్లో పారదర్శకత, డేటా గోప్యత, ఎథికల్ ఏఐ విధానాలను అమలు చేయడంపై దృష్టి సారించే నిబంధనలను ప్రవేశపెడుతుంది. ముఖ్యంగా జనరేటివ్ ఏఐ, అటానమస్ సిస్టమ్స్ వంటి రంగాల్లో ఈమేరకు చర్యలు తీసుకుంటోంది.
- యూరోపియన్ యూనియన్(ఈయూ) ఇప్పటికే ఏఐ చట్టాన్ని అమలు చేస్తుంది. సామాజిక భద్రత, పారదర్శకత, జవాబుదారీతనాన్ని నిర్ధారించే లక్ష్యంతో హైరిస్క్ అప్లికేషన్లపై కఠినమైన నిబంధనలను విధిస్తుంది.
- కెనడాకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా యాక్ట్ (ఏఐడీఏ) బాధ్యతాయుతమైన ఏఐ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తుంది.
- దక్షిణ కొరియా నైతిక కృత్రిమ మేధ కోసం మార్గదర్శకాలను అమలు చేస్తుంది. కృత్రిమ మేధ భద్రత, జవాబుదారీతనాన్ని నియంత్రించడానికి చట్టాన్ని అభివృద్ధి చేస్తోంది.
- పెరూ ప్రభుత్వ సేవల్లో నైతిక ఏఐ వినియోగాన్ని ప్రోత్సహించడానికి, పౌరుల హక్కులను పరిరక్షించడానికి నిబంధనలు ప్రవేశపెట్టింది.
- అమెరికా కృత్రిమ మేధ విధానంలో మాత్రం మార్పు వచ్చింది. బాధ్యతాయుతమైన ఏఐ అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చేలా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2025లో రద్దు చేశారు.
- యునైటెడ్ కింగ్‌డమ్, జపాన్, బ్రెజిల్, కోస్టారికా, కొలంబియాతో సహా అనేక దేశాలు తమ చట్టసభలలో ఆమోదం కోసం కృత్రిమ మేధ బిల్లులను రూపొందించాయి.

**ఏఐ స్ట్రాటజీ డాక్యుమెంట్లు**

- సమ్మిళిత, సుస్థిర వృద్ధిని నిర్ధారించేందుకు, సామాజిక ఆర్థిక ప్రగతిని నడిపించడానికి ఏఐ వినియోగంపట్ల దేశాల ధోరణి ఎలా ఉందనేది నేషనల్ ఏఐ స్ట్రాటజీ డాక్యుమెంట్లు తెలియజేస్తాయి. ప్రస్తుతానికి అధికారిక చట్టాలు పరిమితంగా ఉన్నప్పటికీ ఏఐ పాలనకు మరింత విస్తృతమైన విధానాలు తీసుకువచ్చేందుకు ఈ డాక్యుమెంట్లు తోడ్పడుతాయి. ఆఫ్రికన్ యూనియన్‌తో పాటు సుమారు 85 దేశాలు ఇలాంటి వ్యూహాలను ప్రచురించాయని నిపుణులు తెలియజేస్తున్నారు. ఈ పత్రాల్లో ప్రధానంగా కింది విషయాలు పొందుపరిచారని తెలిపారు.
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రీసెర్చ్, డెవలప్‌మెంట్, మౌలిక సదుపాయాలకు నిధులు కేటాయించడం.
- హెల్త్ కేర్, ఎడ్యుకేషన్, ట్రాన్స్‌పోర్ట్ వంటి రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఏకీకృతం చేయడానికి కాలపరిమితి, ప్రాధాన్యాలను నిర్దేశించడం.
- నిష్పాక్షికత, పారదర్శకత, జవాబుదారీతనం వంటి బాధ్యతాయుతమైన ఏఐ అభివృద్ధికి మార్గనిర్దేశం చేయడానికి సూత్రాలను ఏర్పాటు చేయడం.
- ఏఐ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు పౌరులను సిద్ధం చేయడానికి కావాల్సిన విద్యను ప్రోత్సహించడం.
- ఏఐ భద్రత, ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి భాగస్వామ్యాలు తోడ్పాటు అందించడం.



## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



## ఇన్‌స్టా లవర్‌తో వివాహిత ప్రేమాయణం.. భర్త ఇంటికి వచ్చే సరికి..



**ఛండీగఢ్:** ఇటీవలి కాలంలో సోషల్ మీడియా పరిచయాలు హత్యలకు దారితీస్తున్నాయి. కొందరు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. క్షణికావేశంలో తీసుకునే కొన్ని నిర్ణయాలు.. వారిని జైలుపాలు చేస్తున్నాయి. తాజాగా ప్రియుడి కోసం భర్తనే హత్య చేసిన మరో దారుణ హర్యానాలో చోటుచేసుకుంది. సోషల్ మీడియా రీల్స్ వారి కాపురంలో చిచ్చుపెట్టింది. వివరాల ప్రకారం.. హర్యానాలోని భివానీకి చెందిన ప్రవీణ్‌తో రవీనాకు 2017లో వివాహం జరిగింది. వీరిద్దరికీ ముకుల్ అనే ఆరేళ్ల కుమారుడు ఉన్నాడు. అయితే, రవీనా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. ఒక యూట్యూబ్ రన్ చేస్తూ అందులో వీడియోలు షేర్ చేస్తుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తూ అప్‌లోడ్ చేస్తుంటుంది. ఈ క్రమంలో రెండేళ్ల క్రితం యూట్యూబర్ సురేష్‌తో రవీనాకు పరిచయం ఏర్పడింది. దీంతో, వారిద్దరూ స్నేహితులయ్యారు. అనంతరం, ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఇద్దరూ కలిసి రీల్స్ కూడా చేశారు. ఇలా రెండేళ్ల పరిచయం కాస్తా ప్రేమగా మారడంతో ఇద్దరు మరింత దగ్గరయ్యారు. శారీరకంగా ఇద్దరూ ఒక్కటయ్యారు. ఇలా గడుస్తున్న సమయంలో వారి వ్యవహారం భర్త ప్రవీణ్‌కు వీరి వ్యవహారం తెలిసింది. రవీనాకు గట్టిగానే హెచ్చరించాడు. ఈ క్రమంలో మార్చి 25వ తేదీన రవీనా ఇంటికి సురేష్ వచ్చాడు.. ఇదే సమయంలో ప్రవీణ్ ఇంటికి రావడంతో వారిద్దరూ అభ్యంతరకర స్థితిలో దొరికిపోయారు. తర్వాత, వారి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో, రవీనా, సురేష్ కలిసి.. ప్రవీణ్ హత్య చేశారు. అనంతరం, ప్రవీణ్ మృతదేహాన్ని తన బైక్‌పై తీసుకెళ్లి.. దూరంగా ఉన్న మురుగు కాలువలో పడేశారు. తర్వాత ఏమీ తెలియనట్టుగా ఉండిపోయారు. ఈ ఘటన తర్వాత ప్రవీణ్ కనిపించకపోవడంతో అతడి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసకున్న పోలీసులు.. వారి ఇంటి వద్ద ఉన్న సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించగా.. మృతదేహాన్ని బైక్‌పై తీసుకెళ్తున్న దృశ్యాలు రికార్డు అయ్యాయి. దీంతో, రవీనాను అదుపులోకి తీసుకుని పోలీసులు గట్టిగా విచారించగా.. అసలు విషయం చెప్పుకొచ్చింది. తన ప్రియుడు సురేష్‌తో కలిసి ప్రవీణ్‌ను హత్య చేసినట్టు ఒప్పుకుంది. ప్రస్తుతం సురేష్ పరారీలో ఉండగా.. అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## పిల్లలు కిడ్నాపైతే ఆస్పత్రి లైసెన్స్ రద్దు: సుప్రీం



**న్యూఢిల్లీ:** ఏదైనా ఆస్పత్రి నుంచి పసికందు అపహరణకు గురైతే నిర్లక్ష్యానికి శిక్షగా ఆ ఆస్పత్రి లైసెన్స్‌ను రద్దుచేయాలని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. అంతర్రాష్ట్ర నవజాత శిశువుల కిడ్నాప్ రాకెట్‌లో సూత్రధారులైన 13 మంది నిందితులకు అలహాబాద్ హైకోర్టు గతంలో ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేస్తూ జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం మంగళవారం అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు, హైకోర్టులకు కీలక ఉత్తర్వులిచ్చింది. ''దేశవ్యాప్తంగా అన్ని హైకోర్టులు, జిల్లా కోర్టులు పెండింగ్‌లో ఉన్న పిల్లల కిడ్నాప్‌లు, అక్రమ రవాణా కేసులపై తక్షణం దృష్టిపెట్టాలి. ట్రయల్ కోర్టుల్లోని కిడ్నాప్‌ల కేసుల వివరాలు తెప్పించుకోవాలి. ఈ మేరకు మేం సర్క్యులర్ జారీ చేసిన ఆరు నెలల్లోపు ట్రయల్ కోర్టుల్లో ఈ కేసుల విచారణ కచ్చితంగా పూర్తవ్వాలి. అవసరమైతే కేసులను ప్రతిరోజూ విచారించండి. విచారణ పూర్తవగానే హైకోర్టులు మాకు నివేదించాలి'' అని ధర్మాసనం సూచించింది.

**సిఫార్సులను రాష్ట్రాలు అమలుచేయాలి**

''మానవుల అక్రమ రవాణా ముఖ్యంగా ఆస్పత్రుల్లో నవజాత శిశువులు, బహిరంగ ప్రదేశాల్లో చిన్నారుల కిడ్నాప్ ఉదంతాల నివారణలో రాష్ట్రాలు అవలంబిస్తున్న విధానాల్లో తీవ్ర లోపాలున్నట్లు భారతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (బర్డ్) గుర్తించింది. 2023 ఏప్రిల్ 12వ తేదీన బర్డ్ ఇచ్చిన నివేదికను రాష్ట్రాలు కూలంకషంగా పరిశీలించాలి. నివేదికలోని ప్రతి అంశాన్ని, చేసిన ప్రతి సిఫార్సును రాష్ట్రాలు తప్పక పాటించాలి. మా ఆదేశాలను తూ.చ.తప్పకుండా అమలుచేయండి. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉండొద్దు'' అని సుప్రీం కోర్టు ఆదేశించింది.

### తీవ్రమవుతున్న కిడ్నాప్‌లు

''కిడ్నాపర్ల చెర నుంచి విముక్తి పొందిన చిన్నారులను బాలల ఉచిత, నిర్బంధ విద్య, 2009 చట్టం ప్రకారం స్కూళ్లలో చేర్పించండి. వాళ్ల విద్యావసరాలు తీర్చండి'' అని సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. '' కిడ్నాపర్ల పంథా మారింది. వినూత్న మార్గాల్లో అపహరణ నేరాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి నిందితులకు అలహాబాద్ హైకోర్టు అత్యంత నిర్లక్ష్యంగా బెయిల్ మంజూరుచేయడం నిజంగా బాధపడాల్సిన విషయం. ఈ నిర్లక్ష్య ధోరణి కారణంగా ఇలాంటి మరెందరో నిందితులు బయటికొచ్చి పత్తాలేకుండా పారిపోతున్నారు. దీంతో కేసుల్లో పురోగతి ప్రశ్నార్థకంగా మారుతోంది. కనీసం ఆ నిందితులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వారానికి ఒకసారైనా హాజరయ్యే హైకోర్టు షరతును విధిస్తే బాగుండేది. ఈ కేసుల్లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ వైఖరి సైతం విస్మయం కల్గిస్తోంది. హైకోర్టు ఈ కేసులో బెయిల్ ఇస్తే ఇంతకాలమైనా యూపీ సర్కార్ ఎందుకు బెయిల్‌ను సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించలేదు?. ఈ కేసు తీవ్రతను రాష్ట్రప్రభుత్వం ఏమాత్రం అర్థంచేసుకోలేదు'' అని సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. బాధితులు, వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని యోగి సర్కార్‌ను ఆదేశించింది. నిందితులను రెండు నెలల్లోపు పట్టుకోవాలని ఆదేశించింది.

## సోనియా, రాహుల్‌పై బీజేపీ సంచలన ఆరోపణలు




**ఢిల్లీ:** దేశంలో మరోసారి రాజకీయం ఆసక్తికరంగా మారింది. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై బీజేపీ నేతలు సంచలన ఆరోపణలు చేస్తున్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రికను గాంధీ కుటుంబం తమ ప్రైవేట్ ఏటీఎంగా వాడుకున్నారని ఘాటు విమర్శలు చేశారు బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ రంగంలోకి దిగింది. సోనియా, రాహుల్ గాంధీపై ఈడీ అభియోగపత్రం నమోదు చేసింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా ఈడీ కార్యాలయాల ఎదుట నిరసనలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నిరసనలకు బీజేపీ కౌంటరిచ్చింది. తాజాగా బీజేపీ సీనియర్ నాయకులు రవిశంకర్ ప్రసాద్ స్పందిస్తూ..'కాంగ్రెస్ పార్టీకి నిరసన తెలిపే హక్కు ఉంది. కానీ.. ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగం చేసి నేషనల్ హెరాల్డ్‌కు ఇచ్చే హక్కు లేదు. స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న ప్రజల గొంతును బలోపేతం చేయడానికి ఏర్పాటుచేసిన ఈ వార్తా పత్రికను గాంధీ కుటుంబం తమ ప్రైవేట్ ఏటీఎంగా వాడుకున్నారు. ఈ కేసును కొట్టివేయించడానికి సోనియాగాంధీ, రాహుల్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అవన్నీ విఫలమయ్యాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుంది.

## స్టాలిన్.. కేంద్రం.. ఓ న్యాయ కమిషన్..

**తమిళ సీఎం వ్యూహం ఫలించేనా?.. న్యాయ కమిషన్ వల్ల ఒరిగేదేంటి?.. సిఫారసులు అమలయ్యేనా?**

ఈ మధ్య కాలంలో, కేంద్ర విధానాలపై దక్షిణాది రాష్ట్రాల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోంది. జనాభా ప్రాతిపదికన పార్లమెంటు నియోజకవర్గాలను పునర్విభజించాలన్న కేంద్ర ప్రభుత్వ ఆలోచన.. తాజాగా దక్షిణాది రాష్ట్రాల్లో కాకను పెంచుతోంది. కేంద్రంతో, దక్షిణాది రాష్ట్రాలు తగవు పెట్టుకోవడానికి ఇదొక్కటే కారణం కాదు. కేంద్ర ప్రభుత్వం.. ముఖ్యంగా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈమధ్య తీసుకుంటోన్న కొన్ని కీలక నిర్ణయాలు.. దక్షిణాది రాష్ట్రాల్లోని ఎన్డీయేతర ప్రభుత్వాల అధినేతల్లో తీవ్ర అసంతృప్తిని పెంచుతున్నాయి. అసంతుష్ట సీఎంల జాబితాలో.. తమిళనాడు ప్రభుత్వాధినేత ఎంకే స్టాలిన్ ముందు వరుసలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, వైఖరికి నిరసనగా స్టాలిన్ దక్షిణాది రాష్ట్రాలను ఏకం చేసే పనిలో పడ్డారు. తొలుత, త్రిభాషా విధానంపై.. తమిళనాడులోని అన్ని రాజకీయ పక్షాలనూ.. తన దారిలోకి తెచ్చుకున్నారు. ముందు నుంచీ హిందీ వ్యతిరేక విధానాన్ని ఒంట పట్టించుకున్న తమిళ ప్రజలకు, తాము ఎక్కడ దూరమవుతామోనని, అక్కడి అన్ని పార్టీలూ, త్రిభాషా విధానాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించాయి. ఇదే ఊపులో.. స్టాలిన్, జనాభా ప్రాతిపదికన పార్లమెంటు స్థానాలను పునర్విభజించాలన్న అంశంపై, దక్షిణాదిలోని అన్ని రాజకీయ పక్షాలను ఏకతాటిపైకి తెచ్చేందుకు శ్రీకారం చుట్టారు. ఈ మధ్యనే చెన్నైలో ఎన్డీయేతర పక్షాలతో భేటీని కూడా నిర్వహించారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి కీలక మద్దతుదారుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తప్ప.. మిగిలిన దక్షిణాది రాష్ట్రాల్లోని కీలక పార్టీలన్నీ స్టాలిన్ ఆందోళనతో ఏకీభవించాయి. కేంద్ర ప్రభుత్వ దూకుడును నిలువరించాలని తీర్మానించాయి.

**తొలి తమిళ సీఎంలు.. కీలక కమిషన్లు..**

ఎన్డీయేతర పక్షాల భేటీ తర్వాత, మలి అడుగుగా, ఇప్పుడు, స్టాలిన్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలను తాజాగా నిర్వచించేందుకు, ఈ బంధాలు మెరుగయ్యే అవకాశాలపై అధ్యయనం కోసం ఏకంగా ఓ న్యాయ కమిషన్‌నే నియమించాలని నిర్ణయించారు. తగిన సిఫారసుల కోసం, సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి, జస్టిస్ కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఓ కమిషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు.. మంగళవారం (15042025) నాడు తమిళనాడు అసెంబ్లీలో కీలక ప్రకటన కూడా చేశారు. తమిళనాడు ప్రభుత్వం, ముఖ్యంగా డీఎంకే నేతృత్వంలోని సర్కారు ఇలా కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై కమిషన్‌లను నియమించడం ఇదే తొలిసారి కాదు. 1969 ఫిబ్రవరిలో.. తొలిసారి ముఖ్యమంత్రి అయిన ఎం.కరుణానిధి, ఎనిమిది నెలల్లోనే ఇదే అంశంపై, రిటైర్డ్ న్యాయమూర్తి, జస్టిస్ రాజమన్నార్ నేతృత్వంలో ఓ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఇప్పుడు కూడా.. తొలిసారిగా సీఎం పదవీ బాధ్యతలు చేపట్టిన స్టాలిన్, తండ్రి చూపిన బాటలోనే.. కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై తానూ కమిషన్‌ను నియమించడం విశేషం.

**రాష్ట్రాలు నియమించే కమిషన్ల వల్ల ప్రయోజనముందా?**

కేంద్ర, రాష్ట్ర సంబంధాల పటిష్టతపై కమిషన్ల ఏర్పాటు అంశం కొత్తదేమీ కాదు. 1969లో డీఎంకే అప్పటి అధినేత కరుణానిధి వేసిన జస్టిస్ రాజమన్నార్ కమిషన్‌తో మొదలు పెడితే, ఇందిరాగాంధీ ప్రధానిగా ఉండగా, 1983లో, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజిత్‌సింగ్ సర్కారియా కమిషన్, అనంతరం, 2007లో.. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉండగా, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మదన్‌మోహన్ పూంఛీ వేసిన కమిషన్‌లు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలపై సునిశితంగా అధ్యయనం చేసి సిఫారసులను చేశాయి.




- పి.విజయ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్.

# పూరి సినిమాలో?

'బెగ్గర్' సినిమాలో భాగం కానున్నారట హీరోయిన్ రాధికా ఆప్టే. విజయ్ సేతుపతి హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో 'బెగ్గర్' (ప్రచారంలో ఉన్న టైటిల్) అనే చిత్రం రానుంది. పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ నిర్మించనున్న ఈ సినిమా చిత్రీకరణ జూన్‌లో ఆరంభం అవుతుంది. ఈ సినిమాలోని ఓ కీలక పాత్రలో టబు నటించనున్నారు. తాజాగా రాధికా ఆప్టే నటించనున్నారనే వార్త ప్రచారంలోకి వచ్చింది. మరి... వార్తల్లో ఉన్నట్లు ఈ బ్యూటీ ఈ సినిమాలో భాగం అవుతారా? ఒకవేళ నటిస్తే... టబులానే ఆమె కూడా కీలక పాత్రలో కనిపిస్తారా? లేక హీరోయిన్‌గానా? అనేది త్వరలోనే తెలిసిపోతుంది.



# పెళ్లైన ఎనిమిదేళ్లకు శుభవార్త..
# తండ్రైన జహీర్ ఖాన్



టీమిండియా దిగ్గజ క్రికెటర్ జహీర్ ఖాన్ తండ్రయ్యాడు. అతడి భార్య, బాలీవుడ్ నటి సాగరిక ఘట్కే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని సాగరిక జహీర్ దంపతులు బుధవారం సోషల్ మీడియా వెల్లడించారు.

**చిన్నారి పేరేమిటంటే...**

ఈ మేరకు "ఆ దేవుడి దివ్యాశీసులతో.. మా వెలకట్టలేని సంతోషానికి, చిన్నారి కుమారుడికి స్వాగతం పలుకుతున్నాం" అని పేర్కొన్నారు. తమ కుమారుడికి ఫతేసిన్హ్ ఖాన్‌గా నామకరణం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కుమారుడిని చేతుల్లోకి తీసుకున్న ఫొటోను షేర్ చేయగా.. జహీర్ సాగరికలకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. టీమిండియా స్టార్ విరాట్ కోహ్లి సతీమణి, బాలీవుడ్ హీరోయిన్ అనుష్క శర్మ, కేఎల్ రాహుల్ భార్య, నటి అతియా శెట్టి, టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సతీమణి దేవిశా శెట్టి తదితరులు లవ్ సింబల్‌తో విషెస్ తెలియజేశారు.

**పెళ్లైన ఎనిమిదేళ్లకు శుభవార్త**

కాగా కొన్నాళ్లపాటు సాగరికతో ప్రేమలో మునిగితేలిన జహీర్ ఖాన్.. 2017లో ఇరు కుటుంబాల సమ్మతంతో ఆమెను పెళ్లి చేసుకున్నాడు. తన గత ప్రేమ (ఈశా శర్వాణి) తాలుకు చేదు జ్ఞాపకాలను చెరిపి.. జీవితంలో నవ వసంతం తెచ్చిన సాగరికతో ఎనిమిదేళ్లుగా కలిసి అడుగులు వేస్తున్నాడు. ఇక ఇప్పుడు తమ ప్రేమకు గుర్తుగా కుమారుడి రాకతో ఈ జంట కుటుంబం పరిపూర్ణమైంది.

**దిగ్గజ పేసర్‌గా నీరాజనాలు**

మహారాష్ట్రకు చెందిన 46 ఏళ్ల జహీర్ ఖాన్.. లెఫ్టార్మ్ మీడియం పేసర్. 2000సంవత్సరంలో టీమిండియా తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. పద్నాలుగేళ్ల కెరీర్‌లో 92 టెస్టులు, 200 వన్డేలు, 17 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. టెస్టుల్లో 311, వన్డేల్లో 282, టీ20లలో 17 వికెట్లు కూల్చి.. దిగ్గజ పేసర్‌గా వెలుగొందాడు.

**లక్నో మెంటార్‌గా...**

ఇక అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అనంతరం ఐపీఎల్‌లో కొనసాగిన జహీర్ ఖాన్.. క్యాష్ రిచ్ లీగ్‌లో 100 మ్యాచ్‌లు ఆడి 102 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతం.. ఐపీఎల్ 2025లో లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. అతడి మార్గదర్శనంలో లక్నో ఈ సీజన్‌లో ఇప్పటికి ఏడు మ్యాచ్‌లు పూర్తి చేసుకుని నాలుగు గెలిచింది.



# అంతర్జాతీయ మ్యూజిక్ ఫెస్టివల్..
## మూడో భారతీయ సింగర్‌గా రికార్డు!

మలయాళ ర్యాపర్, సింగర్ హనుమాన్‌కైండ్ సరిహద్దులు దాటుకుని ఇంటర్నేషనల్ లెవల్‌కు వెళ్లిపోయాడు. అంతర్జాతీయంగా పాపులర్ అయిన కోచెల్లా మ్యూజిక్ ఫెస్టివల్‌లో భాగమయ్యాడు. ఇప్పటివరకు ఈ ఉత్సవంలో కేవలం ఇద్దరు భారతీయ సింగర్లు మాత్రమే భాగమయ్యారు. దిల్జిత్ దోసాంజ్, ఏపీ ధిల్లాన్ తర్వాత కోచెల్లాలో భాగమైన మూడో భారతీయ సింగర్‌గా హనుమాన్‌కైండ్ రికార్డు సృష్టించాడు. విజయ్ చివరి సినిమా అయిన జననాయగన్‌లో హనుమాన్‌కైండ్ ఓ స్పెషల్ సాంగ్ క్రియేట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది.

**హాలీవుడ్‌లోనే కెరీర్..**

అలాగే ఈ సంగీత ఫెస్టివల్‌లో కె. షానన్ ఎంట్రీ కూడా అందరినీ ఆశ్చర్యపరిచింది. బాలీవుడ్ సింగర్ కుమార్ సాను కూతురే షానన్. ఈమె పుట్టింది ముంబైలో అయినా చదివింది, కెరీర్‌ను కొనసాగిస్తోంది మాత్రం అమెరికాలోనే! హాలీవుడ్ చిత్రాల్లో నటించడంతో పాటు పలు సాంగ్స్ పాడింది. ఆమె పాడిన గివ్ మి యువర్ హ్యాండ్ బిల్‌బోర్డ్ మ్యాగజైన్‌లోనూ ప్రదర్శితమైంది. ఇదే పాటను కోచెల్లా ఫెస్టివల్‌లోనూ ఆలపించి సంగీతప్రియులను ఉత్సాహపరిచింది. కోచెల్లా ఫెస్టివల్ ఏప్రిల్ 20న ముగియనుంది.

# నిర్మాత దిల్ రాజు ఏఐ కంపెనీ..
# ఇకపై తెలుగు సినిమాల్లో



తెలుగు బడా నిర్మాత దిల్ రాజు మరో కొత్త అడుగు వేశారు. మారుతున్న టెక్నాలజీ, ట్రెండ్ కి తగ్గట్లు కొత్తగా సొంత ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ) కంపెనీ గురించి ప్రకటన చేశారు. ఓ వీడియో కూడా రిలీజ్ చేశారు. తెలుగు సినిమాల్లో ఏఐ టెక్నాలజీకి సంబంధించిన పనులు చేసే క్వాంటమ్ ఏఐ గ్లోబల్ సంస్థతో కలిసి కొత్తగా ఏఐ స్టూడియోను ప్రారంభించబోతున్నట్లు దిల్ రాజు ఓ వీడియో ద్వారా తెలియజేశారు. సినిమా ప్రస్థానం మొదలైన 1913 నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మార్పులు వచ్చాయనేది ఇందులో చూపించారు. పూర్తి వివరాలు మే 4న వెల్లడిస్తామని పేర్కొన్నారు. దిల్ రాజు ప్రకటన బట్టి చూస్తే తాను నిర్మించే సినిమాలతో పాటు టాలీవుడ్ లోని ఇతర చిత్రాల్లో గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్ సహా పలు విభాగాల్లో ఏఐ సాంకేతికతని ఉపయోగించబోతున్నారు. దీని ద్వారా ఎలాంటి మార్పులు జరగబోతున్నాయనేది మరికొన్నేళ్లలో తెలుస్తుంది.







# సూపర్ ఓవర్.. సూపర్ విక్టరీ
# ఎదురులేని ఢిల్లీ
## ఢిల్లీ, రాజస్థాన్ మ్యాచ్ 'టై'.. సూపర్ ఓవర్‌లో ఫలితం

**మహా:** ఐపీఎల్ లో ఢిల్లీ అప్రతిహత విజయాలతో దూసుకెళ్తోంది. ఢిల్లీ రాజస్థాన్ మ్యాచ్ టై కాగా.. సూపర్ ఓవర్ అనివార్యమైంది. ఈ సీజన్ లో తొలిసారి సూపర్ ఓవర్ లో ఢిల్లీ రాజస్థాన్ పై సూపర్ విక్టరీ సాధించింది. సూపర్ ఓవర్ లో రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని నాలుగుబంతుల్లోనే ఢిల్లీ సాధించి మ్యాచ్ ను ముగించింది. ఢిల్లీ తరుపున రాహుల్, స్టబ్స్ బ్యాటింగ్ చేశాడు. ఐపీఎల్ లో 2025లో తొలి సూపర్ ఓవర్ నమోదయింది. ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియంలో బుధవారం ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ 188 పరుగులు చేయడంతో మ్యాచ్ టై గా ముగిసింది. అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగిన హై స్కోరింగ్ థ్రిల్లర్ లో మొదట బౌలింగ్ లో విఫలమైనా రాజస్థాన్.. ఛేజింగ్ లో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (37 బంతుల్లో 51:3 ఫోర్లు, 4 సిక్సర్లు), నితీష్ రానా (28 బంతుల్లో 51:6 ఫోర్లు, 2 సిక్సర్లు) హాఫ్ సెంచరీలు చేసి రాజస్థాన్ జట్టును విజయం అంచుల వరకు తీసుకెళ్లారు. చివరి ఓవర్లో 9 పరుగులు చేయాల్సిన దశలో స్టార్క్ అద్భుతంగా బౌలింగ్ చేసి కేవలం 8 పరుగులే ఇచ్చి మ్యాచ్ టై చేశాడు. మొదటి బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. భారీ ఛేజింగ్ లో రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 188 పరుగులు చేసింది. సూపర్ ఓవర్ అనివార్యమైంది. సూపర్ ఓవర్ లో ఈ సీజన్లో ఫామ్ లో ఉన్న ఢిల్లీ విజయభేరి మోగించింది. 189 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో రాజస్థాన్ కు అద్భుతమైన ఆరంభం లభించింది. ఓపెనర్లు జైశ్వాల్, శాంసన్ చెలరేగడంతో పవర్ ప్లే లో వికెట్ నష్టపోకుండా 63 పరుగులు చేసింది. ఈ దశలో సంజు శాంసన్ (31) గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్ రూపంలో మైదానాన్ని వీడాడు. ఆ తర్వాత పరాగ్ (8) ను అక్షర్ పటేల్ అద్భుతమైన బంతితో బౌల్డ్ చేసి మ్యాచ్ ను ఆసక్తికరంగా మార్చాడు. ఓపెనర్ జైశ్వాల్ కాసేపటికీ హాఫ్ సెంచరీ చేసి పెవిలియన్ కు చేరడంతో మ్యాచ్ ఢిల్లీ వైపుకు మొగ్గింది. అయితే నితీష్ రానా, జురెల్ (24) ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా మ్యాచ్ ను విజయం ముంగిట తీసుకొచ్చారు. రానా ఔటైనా హెట్ మేయర్ తో కలిస్ జురెల్ మ్యాచ్ ఫినిష్ చేసే ప్రయత్నం చేశాడు. అయితే స్టార్క్ చివరి ఓవర్లో మ్యాజిక్ చేసి రాజస్థాన్ విజయాన్ని దూరం చేశాడు. ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, స్టార్క్ తలో వికెట్ తీసుకున్నారు. టాస్ ఓడి మొదటి బ్యాటింగ్ చేసిన ఢిల్లీ భారీ స్కోర్ చేసింది. టాపార్డర్ లో అభిషేక్ పోరెల్ (37 బంతుల్లో 49: 5 ఫోర్లు, ఒక సిక్సర్), రాహుల్ (38) భాగస్వామ్యంతో పాటు అక్షర్ పటేల్ (14 బంతుల్లో 34:4 ఫోర్లు, 2 సిక్సర్లు) స్టబ్స్ (18 బంతుల్లో 34: 2 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపులతో నిర్ణీత 20 ఓవర్లలో ఢిల్లీ క్యాపిటల్స్ 5 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. 49 పరుగులు చేసిన అభిషేక్ పోరెల్ టాప్ స్కోరర్ గా నిలిచాడు. రాజస్థాన్ బౌలర్లలో ఆర్చర్ రెండు వికెట్లు పడగొట్టాడు. హసరంగా, తీక్షణ తలో వికెట్ తీసుకున్నారు.

# ఐపీఎల్‌లో మ్యాచ్ ఫిక్సింగ్?
## ప్లేయర్లకు హైదరాబాద్ వ్యాపారవేత్త గాలం
### ఫ్రాంచైజీలకు బీసీసీఐ వార్నింగ్.. నోటీసులు జారీ చేసిన బీసీసీఐ



**మహా :** ఇండియన్ ప్రీమియల్ లీగ్(ఐపీఎల్) కు ఉన్న క్రేజ్ ను తమ ఆర్థిక స్వార్థం కోసం వినియోగించుకునేందుకు కొంత మంది రంగంలోకి దిగారు. ప్రపంచ క్రికెట్‌లో ఈ పొట్టి ఫార్మాట్ లీగ్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ఏడాది కొకసారి ఈ లీగ్ జరుగుతున్న సమయంలో భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ప్రేమికులు దీని గురించే మాట్లాడుకుంటారు. ఐపీఎల్ సీజన్‌లో క్రికెట్‌ను ఎంజాయ్ చేసేవారు ఉన్నట్లే, లీగ్ వచ్చిందంటే బెట్టింగ్ మాఫియా కూడా రెచ్చిపోతుంది. అప్పుడప్పుడు ఫిక్సింగ్ ఆరోపణలు కూడా వినిపిస్తుంటాయి. ఈ నేపథ్యంలోనే ఓ సంచలన వార్త క్రికెట్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఫిక్సింగ్‌కు ప్రయత్నాలు జరుగుతున్నట్లు బయట పడింది. దీంతో అప్రమత్తమైన బోర్డ్ ఆఫ్ కంట్రోల్ క్రికెట్ ఇన్ ఇండియా బీసీసీఐ, ఐపీఎల్‌లోని 10 ఫ్రాంచైజీలకు వార్నింగ్ నోటీసులు ఇచ్చింది.

**హైదరాబాద్ బిజినెస్‌మ్యాన్**

హైదరాబాద్‌కు చెందిన ఓ బిజినెస్‌మ్యాన్ జట్ల ఆటగాళ్లు, కోచ్‌లు, సపోర్ట్ స్టాఫ్, కామెంటేటర్లనూ వదలకుండా ప్రలోభపెట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు బీసీసీఐకి చెందిన యాంటీ కరప్షన్ సెక్యూరిటీ యూనిట్ ఏసీఎస్ యూకి సమాచారం అందింది. పుంటెర్స్, బుకీలతో అతడికి సంబంధం ఉన్నట్లు తెలిసింది. అతడు ఇప్పటికే పలు అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు రికార్డులున్నాయని సమాచారం అందింది. అలాంటి వ్యక్తి ఐపీఎల్ టీమ్‌లతో సంబంధం ఉన్న వ్యక్తులను ప్రలోభపెట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు ఎసీఎస్ యూకు తెలిపింది. వ్యాపారవేత్తతో ఏవైనా సంభాషణలు జరిపితే తమకు నివేదించాలని ఏసీఎస్ యూ కోరింది. జాగ్రత్తగా ఉండాలని ఐపీఎల్ భాగస్వాములకు సూచించింది.

**ఖరీదైన గిఫ్ట్‌లతో బుట్టలో వేస్తాడు**

సదరు వ్యాపారవేత్త ఖరీదైన గిఫ్ట్‌లు, ఆభరణాలతో బుట్టలో పడేస్తాడని ఏసీఎస్‌యూ తెలిపింది. కాగా, ఇప్పటికే ఆ వ్యాపారవేత్త కొంతమంది ప్లేయర్లకు, కోచ్‌లను కలిసి ఖరీదైన గిఫ్ట్‌లు ఇచ్చినట్లు కూడా వార్తలు వచ్చాయి. అభిమానిని అని చెప్పుకుంటూ ఆటగాళ్లు బస చేస్తోన్న హోటల్స్‌కు వెళ్తాడని తెలిసింది. ఇప్పటికే అలా కొంతమందిని కలిశాడని, వారిని ప్రైవేటు పార్టీలకు కూడా ఆహ్వానించినట్లు సమాచారం. ఆటగాళ్ల కుటుంబాలను కూడా కలిసి ఖరీదైన బహుమతులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలుస్తోంది.

## సోషల్ మీడియాలో ట్రాప్

సదరు వ్యాపారవేత్త- ప్లేయర్లు, కోచ్‌లకు ఉన్న బంధువులను సోషల్ మీడియా ద్వారా కూడా సంప్రదించే ప్రయత్నాలు చేస్తున్నాడని వార్తలు వచ్చాయి. అందుకే సామాజిక మాధ్యమాల్లో కూడా ఎవరైన వ్యక్తి సంప్రదిస్తే- జాగ్రత్తగా ఉండాలని, వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని బీసీసీఐ కోరింది. ఇలాంటి ఆన్‌లైన్ కాంటాక్ట్స్ ఫిక్సింగ్‌కు దారితీసే అవకాశం ఉందని ఏసీఎస్ యూ కూడా ఆందోళన వ్యక్తం చేస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com